విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

ఆదివారం 12, జనవరి - 2025 8 పేజీలు

అభిషేక్‌రెడ్డికి మాజీ సీఎం జగన్ నివాళి

విశాలాంధ్ర-పులివెందుల: డాక్టర్ వైఎస్ అభిషేక్‌రెడ్డికి శనివారం మాజీ సీఎం జగన్‌తో పాటు ఆయన సతీమణి భారతిరెడ్డి నివాళులు అర్పించారు. అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో వెంటి లేటరుపై చికిత్స పొందుతూ శుక్రవారం తుదిశ్వాస వదలిన విషయం తెలిసిందే. అదే రోజు రాత్రి సుమారు ఒంటి గంట ప్రాంతంలో అభిషేక్‌రెడ్డి మృతదేహాన్ని పులివెందులకు తీసుకుచ్చారు. వైఎస్సార్ అభిమానుల సందర్శనార్థం ఆయన స్వగృహంలో అభిషేక్‌రెడ్డి పార్థివదేహాన్ని ఉంచారు. ఈ క్రమంలో బెంగళూరు నుంచి జగన్ పులివెందుల చేరుకుని అనంతరం వైఎస్ మదన్‌మోహన్‌రెడ్డి ఇంటికి చేరుకున్నారు. అక్కడ అభిషేక్‌రెడ్డి పార్థివ శరీరం వద్ద జగన్‌తో పాటు కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, బంధువులు శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం అశ్రునయాలన నడుమ అభిషేక్‌రెడ్డికి వైఎస్సార్ ఘాట్ వద్ద అంతిమ సంస్కారాలు నిర్వహించారు.

వడ్డే ఓబన్న త్యాగాలు భావి తరాలకు స్ఫూర్తిదాయకం

- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటి: స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న త్యాగాలు, భావి తరాలకు స్ఫూర్తిదాయకమని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం రాయచోటి పట్టణంలోని స్టేట్ గెస్ట్ హౌస్ నందు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్వాతంత్ర్య సమర యోధుడు వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాల సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. వడ్డె ఓబన్న 11 జనవరి 1807న నంద్యాల జిల్లా, సంజమల మండలంలోని నొస్సం గ్రామంలో జన్మించారు. ఆయన వడ్డె సుబ్బన్న, సుబ్బమ్మ దంపతులకు జన్మించారని, వడ్డె ఓబన్న గ్రామ రక్షకునిగా (తలారి)గా

2

చంద్రన్న ఇల్లు రాదు -జగనన్న ఇల్లు రద్దు కాదు.?

త్రిశంఖు స్వర్గంలో జగనన్న లబ్ధిదారులు..!



విశాలాంధ్ర - బద్వేలు : భారత రాజ్యాంగం ప్రకారం దేశ పౌరులందరికీ జీవించే హక్కులో భాగంగా కూడు గూడు గుడ్డ వంటి ప్రాథమిక అవసరాలను కల్పించవలసిన అవసరం రాజ్యంపై ఉంది. సంఘజీవి ఆయన మానవులకు సామాజిక స్థిరత్వం అందించేది ఇల్లు ప్రభుత్వాలు వివిధ పథకాలు ద్వారా గూడు లేని నిరుపేదలకు ప్రక్క గృహాలు మంజూరు చేస్తామని భారీ ఎత్తున హామీలు ఇచ్చి కంటీ తుడుపుగా తమ వర్గీయులకు వాటిని కట్టబెట్టి చేతులు దులుపుకుంటున్న వైనం గత నాలుగు దశాబ్దాలుగా జరుగుతుంది అనేది బహిరంగ సత్యం నాసిరకంగా నిర్మించిన గృహాలు దశాబ్ద కాలం నిలవటం కూడా కష్టమే ఐనప్పటికీ ఇందిరమ్మ గృహాల నిర్మాణంలో నాటి కాంగ్రెస్ పార్టీ నిర్మించిన పెంకుటిల్లు శిథిలమైనప్పటికీ ప్రస్తుతం సదరు స్థలాల విలువ భారీగా పెరిగిరావడంతో అప్పటి లబ్ధిదారులు కొందరు ప్రక్క గృహాలు నిర్మించుకొని స్థిరనివాసం ఏర్పాటు చేసుకున్నారు ఈ పథకాల వల్ల పేదలకు అంత ఇంతో మంచే జరిగింది. ప్రతి పథకం అమలులో మాకేమిటి అని ఆలోచించిఅమలుపరిచిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పథకాలలో జగనన్న శాశ్వత గృహ నిర్మాణ పథకం ఒకటి నాటి నాయకులకు ఆర్థికపరంగా సంతృప్తం చేయటానికి భూసేకరణ జరిగింది. పట్టణానికి దూరంగా ఉన్న సుదూర ప్రాంతాలలో నాటి నాయకుల బినామీలకు పట్టాలు మంజూరు చేసి జగనన్న గృహాలు నిర్మాణం పేరుతో తిరిగి వాటిని కొనుగోలు చేయడంతో జగనన్న గృహాల నిర్మాణంలో మొదట అవినీతి అంకం మొదలైందని చెప్పవచ్చు అనంతరం సదరు భూములను చదును చేసే నేపంతో కోట్లాది రూపాయలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు జోబులు నింపింది నిర్మాణాలు కట్టడానికి స్టల సేకరణ లు పూర్తయిందని బద్వేల్ పట్టణానికి మూడు వైపులా జగనన్న కాలనీలా పునాదులు వేశారు కాంట్రాక్టర్లు అంత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తాబేదారులని చెప్పనక్కర్లేదు నిజానికి ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద వచ్చిన కేంద్ర నిధులను

2

సిద్ధవటం అటవీ ప్రాంతంలో కూంబింగ్

విశాలాంధ్ర- సిద్ధవటం : కడప జిల్లా డిఎఫ్ఓ, వినీత్ కుమార్ ఆదేశాల మేరకు, సిద్ధవటం ఎఫ్ఆర్ఓ కళావతి ఆధ్వర్యంలో శనివారం రోళ్ళబోడు, గొల్లపల్లి, సిద్ధవటం బీట్ల నందు సమస్యాత్మక ప్రదేశాలలో ఎర్రచందనం స్మగ్లర్ల కోసం కూంబింగ్ నిర్వహించడం జరిగింది. సంక్రాంతి పండుగ సందర్భంగా ఎర్రచందనం స్మగ్లర్ల అడవిలోకి ప్రవేశించకుండా స్పెషల్ టీమ్స్ ఏర్పాటు చేసి కూంబింగ్ నిర్వహిస్తున్నామని ఫారెస్ట్ రేంజ్ అధికారి కళావతి తెలిపారు. అటవీ సమీప గ్రామాల ప్రజలకు అనుమానాస్పదంగా కొత్త వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే వెంటనే అటవీ శాఖ అధికారులకు తెలియజేయాలని కోరారు. ఈ కూంబింగ్ నందు గొల్లపల్లి డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ కె ఓబులేష్ , గొల్లపల్లి ఎఫ్బిఓ మధు, రోళ్ళబోడు ఎఫ్బిఓ ఆది విశ్వనాథ్ , సిద్ధవటం ఎఫ్బిఓ పెంచల్ రెడ్డి, బేస్ క్యాంప్ సిబ్బంది స్ట్రైకింగ్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

వడ్డే ఓబన్న త్యాగాలు భావి తరాలకు స్ఫూర్తిదాయకం

(మొదటి పేజీ తరువాయి)

పని చేసే వారన్నారు. వడ్డే ఓబన్న స్వాతంత్ర సమర యోధుడు యుద్ధ వీరుడు సర్వ సైన్యాధ్యక్షుడు గెరిల్లా యుద్ధ వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కి సర్వ సైన్యాధ్యక్షుడుగా ఉండి ఆనాటి బ్రిటీషర్లపై అక్రమ పన్ను వసూళ్లకు పాల్పడుతున్నందుకు మన దేశం స్వాతంత్రం కొరకు ఆనాడే పోరాడి ప్రాణ త్యాగాలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పరుగు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న

స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న ఉద్యమ పోరాటం భావి తరాలకు స్ఫూర్తిదాయకం అని జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్ రావు పేర్కొన్నారు. శనివారం ఉదయం రాయచోటి కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ మీటింగ్ హాల్లో జిల్లా బిసిసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ముందుగా డిఆర్ఓ మధుసూదనరావు బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి మరియు వడ్డెర కుల సంఘ నాయకులు స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ జిల్లా అధికారి సురేష్ బాబు, వడ్డెర సంఘ నాయకులు, ఓ పి డియర్ రాష్ట్ర సహాయ కార్యదర్శి టి ఈశ్వర్, ఏపీ ఉదయ విద్యావంతుల వేదిక రాష్ట్ర కన్వీనర్ జీవానందం, ఎంఆర్పిఎస్ నాయకులు రామాంజనేయులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఇల్లు రద్దు కాదు.?

(మొదటి పేజీ తరువాయి)

ఉపాధి హామీ పథకంలో ఉన్న నిధులను కలిపి తాము ఏదో పేదల ఇల్లు కట్టిస్తున్నామని భ్రాంతి కల్పించారు రాష్ట్ర ప్రభుత్వ వాటా పెద్దగా లేకపోయినా స్థల సేకరణ నుండి గృహ నిర్మాణ అవసరాలకు కావలసిన సామాగ్రి సానిటరీ కలప కరెంట్ పరికరాలు వంటి వస్తువులన్నీ కాంట్రాక్టులు తమ అనుచరులకి ఇచ్చి అరా కోరగా సెంటు స్థలంలో ఏ మాత్రం నివాసయోగ్యం కానీ ఇల్లు నిర్మించి సదరు గృహాల సమూహానికి కొన్నిచోట్ల జగన్మోహనాపురం అనే నామకరణం చేసి మురిసిపోయారు తీరా చూస్తే పట్టణంతో అనుసంధానంలేని సదరునిర్మాణాల్లో నివాసం ఉండేందుకు ప్రజల ముందుకు రాకపోవడంతో అరా-కొరా పూర్తయిన జగనన్న కాలనీలు నాటి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అసమర్ధతకు నిలువెత్తు సాక్ష్యంగా నిలిచాయి ఏది ఎలా ఉన్నా అద్దె ఇల్లు బాధలు తట్టుకోలేక కొందరు లబ్ధిదారులు సదరు ఇళ్లలో కాపురం ఉందామని ప్రయత్నించిన నిర్మాణాల సామాగ్రి నుండి బోర్ లో వేసిన మోటర్లు సహా దొంగలు ఎత్తుకొని పోవడంతో ప్రజలు బెంబేలెత్తి జగనన్న కాలనీకి దండం పెట్టి అద్దె ఇళ్లలో కొనసాగుతున్నారు దీనికి ఉదాహరణ నాటీ ఎమ్మెల్యే సొంత గ్రామానికి దగ్గరగా ఉన్న పెద్ద చెరువు ఒడ్డున పెద్ద ఎత్తున నిర్మించిన జగనన్న కాలనీ అవినీతికి సాక్ష్యంగా నేటికి నిలిచే ఉన్నది. ప్రస్తుత పరిస్థితి ఏమిటంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రైవేట్ సైన్యంగా పిలవబడేవాలంటీర్లు ఇల్లు ఇల్లు తిరిగి జగనన్న ఇంటి లబ్ధిదారులను ఎంపిక చేయడంలో ప్రజలు ఎంతో మురిచిపోయారు.

సదరు పథకంలో భాగస్వాములయ్యారు అయితే తమ మనవడి నివాసానికి కూడా పనికిరాని ప్రదేశం లో గృహాల నిర్మించి తమ పార్టీ క్షేత్రస్థాయి నాయకులకు కడుపు నింపారని జగనన్న గృహాల లబ్ధిదారులు ఆలస్యంగా తెలుసుకున్నారు నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం పాత పద్ధతిలో సిమెంటు కడ్డీలతో పాటు నాలుగు లక్షల రూపాయలు మంజూరు చేసి గృహ నిర్మాణం చేపడతామని అన్నా అర్హులైన లబ్ధిదారులు ఒకరు కనిపించకపోవడం గమనించదగ్గ అంశం దీనితో అరాకొరా పూర్తయిన మౌలిక సదుపాయాలు లేని జగన్ గృహాలలోచేరలేక బాడుగులు కట్టలేక మాకొద్దు బాబు జగనన్న ఇల్లు అంటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో తాము పొందిన గృహాలను రద్దు పరచి పట్టణానికి దగ్గరలో లబ్ధిదారుడు తమకు తాముగా నిర్మించుకునేందుకు అధికారుల చుట్టూ తిరుగుచున్నారు.

అయితే నాటి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతి లబ్ధిదారుడి ఆధార్ కార్డు అనుసంధానమై ఉండటం వలన జగనన్న గృహ లబ్ధిదారులు అందరూ అయ్యోమాయ0లో పడ్డారు పట్టణంలో గుంతపల్లి అడ్డరోడ్డు సర్వే నెంబర్ 18 80 చెన్నంపల్లి రోడ్డుకి ఎగువన నిర్మించిన జగన్ అన్న గృహాలు భాకరాపేట వద్ద నిర్మించిన జగనన్న కాలనీ పాక్షికంగా నివాసానికి అనుకూలంగా ఉన్న అప్పటి నాయకుల సంతృప్తి కోసం వల్లేల వారి పల్లి సమీపంలో నిర్మించిన వందలాది జగనన్న గృహాల లబ్ధిదారులు తమ ఇళ్ళను రద్దు చేయమని అధికారుల చుట్టూ తిరుగుతున్నారు.

పై విషయంపై హౌసింగ్ ఏఈ వివరణ కోరగా నివాసయోగ్యం కానీ మా గృహాలు రద్దు చేయాలని కోరుతున్నారని ఇప్పుడు జగనన్నలబ్ధిదారులను క్యాన్సిల్ చేయడం కుదరదని పెండింగ్ బిల్లులు ఏమైనా ఉంటే మార్చిలోపు వారు నిర్మాణాలు చేసుకుంటే బిల్లులుచెల్లిస్తామని ఇప్పటికే కాలనీలకు మౌలిక సదుపాయాలు సమకూర్చామని కరెంటు రోడ్లు ఏర్పాటు చేశామని తెలిపారు.

అనాథలకు అండ...సేవలు మెండు

వివేకానందుని బాటలో 14 ఏళ్ళుగా సేవలు

నేడు జాతీయ యువజన దినోత్సవం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : అదొక మారుమూల కుగ్రామం. అతి సామాన్యమైన పేద రైతు కుటుంబంలో జన్మించాడు ఆ యువకుడు. చదువుకోవడానికి ఆర్థిక పరిస్థితులు అడ్డంగా మారిన తన జీవిత లక్ష్యాన్ని సాధించడానికి చిన్న చితక పనులు చేసి విద్యను అభ్యసించాడు.. తాను చదువుతున్న సమయంలోనే స్వామి వివేకానందుడి గురించి తెలిసి తన జీవితం తన కోసం కాదని, నలుగురికి మంచి చేయడం కోసం ఉపయోగపడాలని నిర్ణయించుకుని వివేకానంద ఫౌండేషన్ అనే సంస్థ స్వచ్ఛంద సేవా సంస్థను స్థాపించాడు ఆ యువకుడు. ఒక వైపు సామాజిక సేవ చేస్తూనే ప్రభుత్వ ఉద్యోగం సాధించాడు. తనకు వచ్చే జీతంలో సగభాగాన్ని సేవ కోసం కేటాయించుకున్నాడు. సేవ చేయడానికి పేదరికం, వయస్సు, ఉద్యోగం ఇవేవి అడ్డం కాదని, మంచి మనసుంటే చాలు అని నిరూపిస్తున్నాడు. గత 14 సంవత్సరాలుగా అలుపెరుగుకుండా అనాధలకు, పేదలకు, విద్యార్థులకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న ఆ యువకుడే పాపిజెన్ని రామకృష్ణారెడ్డి. తన లాంటి భావజాలం కలిగిన దాదాపు 50 మంది సభ్యులతో, స్వచ్ఛందంగా సాయం చేసే దాతల సహకారంతో తాను చేస్తున్న సేవా కార్యక్రమాలు ఇవి... జన్మనిచ్చిన తల్లి, జన్మకు కారణమైన తండ్రి, జన్మించిన ఊరు జీవితాంతం గుర్తుంచుకోవాలనే ఈ అభిప్రాయాన్ని నరనరాన జీర్ణించుకున్న రామకృష్ణారెడ్డి తాను పుట్టిపెరిగిన తెల్లపాడు గ్రామంలో ఎన్నో ఏళ్ళుగా ఉంటున్న నాటుసారా మీద ఉద్యమం చేపట్టి సంపూర్ణ మద్యపాన నిషేధం చేయగలిగారు. గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ప్రతి ఏటా చలికాలంలో అనగా నవంబర్ నెలలో రోడ్ల మీద ఉండే అభాగ్యులకు దుప్పట్లు పంపిణీ చేసి ఆసరాగా నిలుస్తున్నారు. ఇప్పటివరకు దాదాపు 3000 మంది నిరాశ్రయులకు దుప్పట్లు అందించి తమ సేవాభావం చాటుకున్నారు. కలసపాడు, కాశినాయన, పోరుమామిళ్ల మండల పరిసరాల్లో మరణించిన 57 మంది అనాథలకు అన్ని తామై సంప్రదాయ పద్ధతిలో అంత్యక్రియలు నిర్వహించి ఆత్మ బంధువులయ్యారు. ఫ్రీజర్ బాక్సు, వైకుంఠ రథం ఏర్పాటు చేసి పేదల అంతిమసంస్కారాలకు సహకారం అందిసున్నారు. ఆకలితో అల్లాడేవారికి అన్నదానాలు చేస్తూ ఆకలిని తీరుస్తున్నారు. కష్టాలతో సతమతమవుతున్న నిరుపేదలకు నిత్యావసర సరుకులు ఇస్తూ భరోసా కల్పిస్తున్నారు. 67 ప్రభుత్వ పాఠశాలల్లోని 3,182 మంది పేద విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలు వంటి విద్యా సామాగ్రి పంపిణీ చేశారు. పదోతరగతి విద్యార్థులకు 4,700 కెరీర్ గైడెన్స్ పుస్తకాలను, పరీక్షా సామాగ్రిని పంపిణీ చేశారు. పేద విద్యార్థులకు చదువుపరంగా తమ వంతు సహాయం చేసి బాసటగా నిలుస్తున్నారు. యువతలో, విద్యార్థుల్లో మానవతా విలువలు పెంపొందించాలని 160 పైగా వ్యక్తిత్వ వికాస సదస్సులు నిర్వహించారు. తొమ్మిది, పది, ఇంటర్ పిల్లలకు తల్లిదండ్రుల ప్రాముఖ్యత గురించి తెలిసేలా వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులను అందజేస్తున్నారు. వివేకానంద బోధనలతో కూడిన 4800 పుస్తకాలను పంపిణీ చేశారు. విజ్ఞాన దీపిక, కలాం-సలాం, సేవాంజలి అనే పుస్తకాలను రూపొందించి 2500 మందికి ఉచితంగా అందచేశారు. గ్రామాల్లో యువత సహకారంతో గ్రంథాలయాలు ఏర్పాటు చేస్తున్నారు. రక్తదానం పట్ల చైతన్యం తీసుకువస్తున్నారు. ఆపదలో, అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారికి రక్తం సమకూరుస్తున్నారు.

గ్రామాల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో శ్రమదానం చేసి మొక్కలు నాటి, సంరక్షిస్తున్నారు. ఏటా వివేకానందుడి జయంతిని చాలా ఘనంగా జరుపుతున్నారు. సమాజంలోని స్ఫూర్తి వంతమైన 420 మందిని గౌరవంగా సత్కరించారు. నిరుపేదలు కలిగిన రామాయ్యపల్లె, వరికుంట్ల కాలనీల్లో పలు సేవలు చేస్తున్నారు. వీరు చేస్తున్న సేవలకు నిదర్శనంగా జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు 100కి పైగా పురస్కారాలు అందించడం గర్వించదగిన విషయం.

అభాగ్యులకు ఆశ్రయమిస్తాం

పాపిజెన్ని రామకృష్ణారెడ్డి, వ్యవస్థాపకులు, వివేకానంద సేవాశ్రమం

ఆదరణ లేని అభాగ్యులకు, వృద్ధులకు, వికలాంగులకు మరియు అంత్య దశలో ఉన్నవారికి ఆహారంతో పాటు ఆప్యాయతను పంచుతున్నాం. ఎక్కడ ఆదరణ లేని వారు కనపడినా 8897292237 అనే ఫోన్ నెంబర్‌కు తెలియచేస్తే మా సేవాశ్రమంలో ఆశ్రయం కల్పించి కొత్త జీవితాన్ని ఇస్తాం.

ముందస్తు సంక్రాంతి సంబరాలు విజయవంతం

విశాలాంధ్ర- సిద్ధవటం : మండలంలోని స్థానిక శ్రీ నలంద ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు వైభవంగా నిర్వహించామని పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లక్ష్మణ స్వామి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మొదటగా విద్యార్థిని విద్యార్థులకు ముగ్గుల పోటీలు సీనియర్స్, జూనియర్స మరియు సబ్ జూనియర్స్ మూడు కేటగిరిలలో 64 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. సంక్రాంతిలో మొదటి పండుగ భోగి పండుగ సందర్భంగా భోగి మంటలు, పొంగిళ్ళు, విద్యార్థిని విద్యార్థులకు వారి తల్లిదండ్రుల ద్వారా భోగి పండ్లను వేసి ఆశీర్వదించారు.సంక్రాంతిలో రెండో పండగ సందర్భంగా హరిదాసులు, కోడి పందాలు పండుగ యొక్క విశిష్టతను తెలుపుతూ పాటలతో నృత్యాలు ఆలాగే ప్రసాదాలు అందరికీ పంచారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ సిద్ధవటం మేనేజర్ గంగాదేవి, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ ,ఉప్పరపల్లి శ్రీవిద్య విచ్చేశారు.ముగ్గుల పోటీలు నిర్వహించడం అందులో 64 మంది విద్యార్థులు పాల్గొనడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమానికి పరిశీలకులుగా ఎస్వీ బీవీడీ సభా హై స్కూల్ ఎండి మధుసూదన వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బాలు గారి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ఈ వేడుకలలో మా పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొనడం చాలా సంతోషదాయకమన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

11వ పోలీస్ బెటాలియన్‌లో వడ్డే ఓబన్న జయంతి వేడుకలు

విశాలాంధ్ర-సిద్దవటం : మండలంలోని 11వ ఏపీఎస్పీ బెటాలియన్ లో శనివారం స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న గారి జయంతి వేడుక ఘనంగా జరిగింది. ఇంచార్జి కమాండెంట్ డి. నాగేశ్వరప్ప ఆదేశాల మేరకు 11వ పోలీస్ బెటాలియన్ లో స్వతంత్ర సమరయోధులు వడ్డే ఓబన్న జయంతి వేడుక జరిగింది. వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లోని కర్నూల్ జిల్లా నొస్సం వాసి ఈయన సంచార జాతికి చెందిన వడ్డే కులంలో సుబ్బన్న, సుబ్బమ్మ లకు జనవరి 11, 1807 లో జన్మించాడు. స్వాతంత్ర్య పోరాటంలో వడ్డే ఓబన్న పోరాటం వీరోచితమని ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేసిన సాయుధ పోరు ఈ భీకర పోరులో, సైన్యాధ్యక్షుడిగా వడ్డే ఓబన్న పోషించిన వీరోచిత పాత్రను వీరత్వాన్ని దేశ స్వతంత్రం కోసం అయన ప్రాణాలను అర్పించి అందరికి అయన ఆదర్శంగా నిలిచారని వారు కొనియాడారు. ఈ యొక్క కార్యాక్రమము నందు అసిస్టెంట్ కమాండెంట్ పి.యెన్.డి. ప్రసాద్, ఆర్ఐ లు, ఆర్ఎస్ఐ లు, మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

అభిషేక్‌రెడ్డికి బిటెక్ రవి నివాళి

విశాలాంధ్ర-పులివెందుల: వైసీపీ యువనేత డాక్టర్ వైయస్ అభిషేక్ రెడ్డి పార్థివదేహానికి పులివెందుల అసెంబ్లీ టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి, పలువురు టిడిపి నాయకులు నివాళి అర్పించారు. ఇటీవల అస్వస్థతకు గురైన అభిషేక్ రెడ్డి చికిత్స పొందుతు శుక్రవారం హైదరాబాద్‌లో తుదిశ్వాస విడిచారు. ఈ క్రమంలో బిటెక్ రవి వారి నివాసానికి చేరుకుని పార్థివ దేహానికి నివాళి అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం బిటెక్ రవి మాట్లాడుతూ చిన్న వయసులో అభిషేక్ రెడ్డి మృతిచెందడం చాలా బాధాకరమన్నారు. అభిషేక్ రెడ్డి మృతికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ పార్థివ దేహానికి నివాళులర్పించిన బీటెక్ రవితో పాటు టిడిపి సీనియర్ నేతలు జోగిరెడ్డి, మద్దూరు వెంకట్రామిరెడ్డి మహబూబ్ బాష, రఘునాథ్ రెడ్డి, మరో సీనియర్ నేత భాస్కర్ రెడ్డి, అన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి, సారెడ్డి గంగాధరరెడ్డి తదితరులు పాల్గొన్నారు

రూపాయికి విలువలేకపోవడం శోచనీయం: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: ప్రపంచ మార్కెట్లో రోజు రోజుకీ మన రూపాయికి విలువ లేకుండా పోతుండడం శోచనీయం,ప్రమాదకరమని మాజీ రాజ్యసభ సభ్యులు తులసిరెడ్డి పేర్కొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాజాగా డాలరుతో రూపాయి మారకం విలువ ఎన్నడూ లేని విధంగా 86 కు పడిపోయిందన్నారు. దేశ చరిత్రలోనే ఇది అత్యంత కనిష్ట స్థాయికి పడిపోయిందన్నారు. 2014లో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం దిగిపోయేనాటికి ఒక అమెరికన్ డాలర్ విలువ రూ. 62.33.అని ఆనాడు మోడీ తదితర బిజెపి నాయకులు తీవ్రంగా విమర్శించారు.విదేశీ మారక నిల్వలు హరించుకు పోతాయ్.ప్రస్తుతం మన వద్ద 635 బిలియన్ డాలర్ల విదేశీ మారక నిల్వలు వున్నాయని తెలిపారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే దేశ ఆర్థిక వ్యవస్థ తీవ్ర ప్రమాదంలో చిక్కుకుంటుందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. రూపాయ్ మరింత పతనం కాకుండా కేంద్ర ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందని తులసిరెడ్డి వెల్లడించారు.

అసాంఘీక కార్యకలాపాలను ఉపేక్షించం :ఎస్ఐ తిమోతి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : సంక్రాంతి పండుగ నేపథ్యంలో అసాంఘీక కార్యకలాపాలను ఉపేక్షించబోమని, కోడిపందేలు, గ్యాంబ్లింగ్ నిర్వహిస్తే చట్టపర కఠిన చర్యలు తప్పవని కలమల్ల ఎస్ఐ తిమోతి హెచ్చరించారు. ఎస్పీ, జమ్మలమడుగు డీఎస్పీ ఆదేశానుసారం స్టేషన్ పరిధిలో పోలీసు యంత్రాంగం యూనిఫామ్ ధరించి సాధారణ వ్యక్తుల వలె సంచరిస్తుంటారని గుర్తుచేశారు.కోడిపందెం, గ్యాంబ్లింగ్ నిర్వహణకు అనుమతులు పొందామని కొందరు మోసగించే ప్రయత్నం చేస్తారని అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. పండుగ సమయంలో అనవసరంగా ఇబ్బందులు పడవద్దని ఆయన గుర్తుచేశారు. అసభ్యకరంగా డ్యాన్సలు నిర్వహించినా కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. అసాంఘీక కార్యకలాపాలపై 9121100533 ఫోన్ నెంబరుకు సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు.

విలువలతో కూడిన పత్రిక 'విశాలాంధ్ర'

క్యాలెండర్ ఆవిష్కరణలో నియోజకవర్గ సమన్వయకర్త రితీష్ రెడ్డి ప్రశంస

విశాలాంధ్ర-అట్లూరు: మానవతా విలువలతో కూడిన దినపత్రిక 'విశాలాంధ్ర' అని బద్వేల్ నియోజకవర్గ సమన్వయకర్త యువ నాయకుడు రితీష్ రెడ్డి అన్నారు. శనివారం బద్వేల్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 'విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా యువ నాయకుడు రితీష్ రెడ్డి మాట్లాడుతూ విశాలాంధ్ర దినపత్రిక పేదల పక్షాన నిలుస్తూ పేద బడుగు బలహీన వర్గాలకు చేదోడు వాదోడుగా పోరాటాలు చేస్తున్న పత్రిక అని కొనియాడారు. అనంతరం మాజీ జెడ్పిటిసి భూపాల్ రెడ్డి, అట్లూరు మండల క్రియాశీల నాయకులు అరవ శ్రీనివాసులురెడ్డి, కేశంపల్లి సీఎం సుబ్బారెడ్డి,అమర్నాథ్ రెడ్డిలు మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా విశాలాంధ్ర పత్రిక కార్మికుల కర్షకుల పక్షాన నిలుస్తూ పేదలకు అండగా నిలుస్తున్న పత్రిక అని వారన్నారు. ఈ కార్యక్రమంలో జీవి సుబ్బారెడ్డి, అట్లూరు మండల ఎంపిపి ఇంచార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య, బోయినపల్లి రామసుబ్బారెడ్డి, సుబ్బారెడ్డి, పొత్తపి.నరసింహ, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతుల ఆదాయం రెట్టింపుకే గోకులాలు

గత వైకాపా హయాంలో 268 మాత్రమే

ఎన్డీఏ 6నెలల సమయంలో 12,500

తెదేపా నియోజకవర్గ బాధ్యులు భూపేష్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రైతుల ఆదాయం రెట్టింపు అవ్వాలన్నదే గోకులాల పథకం ఉద్దేశ్యమని రాష్ట్ర వ్యాప్తంగా ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ హయాంలో 268 గోకులాలు నిర్మిస్తే ప్రస్తుత ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆరునెలల సమయంలో 12,500 గోకులాలు నిర్మితమయ్యాయని జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ తెదేపా బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి గుర్తుచేశారు. మండల పరిధిలో హనుమనగుత్తి, పోట్లదుర్తి, తుమ్మలపల్లె, పెద్దనపాడు గ్రామాల్లో ఒక్కొక్కటి చొప్పున పి.వెంకటాపురం 2, సున్నపురాళ్లపల్లె గ్రామంలో 3 గోకులాల నిర్మాణం పూర్తి కాగా పెద్దనపాడు, తుమ్మలపల్లె గ్రామాల్లో శనివారం గోకులాలను భూపేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా భూపేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఈ పథకంపై కన్నెత్తి చూడకపోగా షెడ్ల నిర్మాణం, నిర్వహణకు ఇవ్వాల్సిన సొమ్ములు సైతం మంజూరు చేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం మినీ గోకులం పథకం పునరుద్దరణకు శ్రీకారం చుట్టడమే కాకుండా ఆరు నెలల్లోనే లబ్దిదారుల ఎంపిక, వారికి షెడ్ల నిర్మాణం, సబ్సిడీ నిధులు ఖాతాల్లో జమ చేయడం జరిగిపోయిందని భూపేష్ తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో వీటిని నిర్మించేందుకు నిర్ణ యించి నిర్మాణం అంచనా వ్యయం రూ.2.30లక్షలుగా పశుసంవర్ధకశాఖ మార్గదర్శకాలు జారీ చేసిందన్నారు. ఇందులో రైతులు రూ.23వేలు చెల్లించాల్సి ఉందన్నారు. పశుపోషకులకు రూ.90 శాతం రాయితీ ఉండేలా ప్రభుత్వం నిర్ణయించిందని భూపేష్ గుర్తుచేశారు. గ్రామీణ ప్రాంతాల్లో పశుపోషణపై ఆధారపడి జీవనం సాగిస్తున్న రైతులకు ఈ పథకం ద్వారా ఆర్థిక ప్రయోజనం చేకూరుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా భూపేష్ తన స్వహస్తాలతో గోమాతకు ఆహారం అందించారు. ఆయా గ్రామాల్లో యువనేతకు బాణాసంచా పేలుళ్లతో ఘనస్వాగతం లభించింది. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరమణయ్య, ఏపీఓ, పశువైద్యులు, సచివాలయ ఉద్యోగులు, కూటమి మండల ఇన్ చార్జి తప్పెట్ల మధుసూదన్‌రెడ్డి, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

పోరాట యోధుడు వడ్డె ఓబన్న - జనసేన జగదీష్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రేనాటి ముద్దుబిడ్డ, స్వాతంత్ర్య సమర యోధుడు వడ్డె ఓబన్న జయంతిని ఈ ప్రాంతంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో ఓబన్న చిత్రపటాన్ని ఉంచి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ జనసేన పార్టీ కోఆర్డినేటర్ డేరంగుల జగదీష్ మాట్లాడుతూ బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడిన మహానుభావుల్లో వడ్డె ఓబన్న ఒకరని గుర్తుచేశారు.ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి బాల్య మిత్రునిగా ప్రాణస్నేహితునిగా తలారిగా సైన్యాధిపతిగా కొరిల్లా యుద్ధ యోధుడిగా వడ్డె ఓబన్న వ్యవహరించేవారని గుర్తుచేశారు. పేదల పక్షాన బ్రిటిష్ సైన్యానికి ఎదురొడ్డి పోరాడిన వ్యక్తి వడ్డె ఓబన్న అని అలాంటి త్యాగమూర్తిని మరువరాదని ఆయన గుర్తుకు తెచ్చారు. ఈ కార్యక్రమంలో అంజిరెడ్డి, జయచంద్రారెడ్డి, సురేంద్ర, ఆదినారాయణ, ధీరజ్, ప్రదీప్, ఖాదర్, ప్రసాద్, కొండయ్య పాల్గొన్నారు.

మండల వైసీపీ ఇన్‌చార్జిగా బాలయ్య

పార్టీ పటిష్టతకు కృషి చేస్తా - జడ్పీటీసీ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎర్రగుంట్ల మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జిగా జడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్యను ఆ పార్టీ అధిష్టానం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా పలువురు బాలయ్యకు ప్రత్యక్షంగా, సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలుపుతూ అభినందించారు. ఈ సందర్భంగా బాలయ్య మాట్లాడుతూ తనపై విశ్వాసంతో పార్టీ అధిష్టానం మండల బాధ్యతలు అప్పగించడం సంతోషంగా ఉందన్నారు. ఎర్రగుంట్ల మండలంలో పార్టీ పటిష్టతకు, బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, కడప పార్లమెంటు సభ్యులు వైఎస్ అవినాష్‌రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథరెడ్డిలకు బాలయ్య కృతజ్ఞతలు తెలిపారు.

చీరలపంపిణీలో మంత్రి సతీమణి హరితమ్మ

విశాలాంధ్ర-రాయచోటి: రాయచోటి మండలంలోని రాజులకాలనీలో లక్ష్మీదేవి ఆధ్వర్యంలో నిర్వహించే చీరల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి సతీమణి హరితమ్మ డ్వాక్రా మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హరితమ్మ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా లక్ష్మీదేవి ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలకు చీరలు పంపిణీ చేయడం ఎంతో శుభప్రదమన్నారు. రాబోయే రోజులలో ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు.

నేటి నుంచి శిల్పారామంలో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణ శిల్పారామంలో ఈ నెల 12 నుంచి సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నట్లు పరిపాలన అధికారి బి. సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 12, 13,14,15 తేదీలలో ఈ కార్యక్రమాలు ఉంటాయని, ప్రముఖ డ్యాన్స్ మాస్టర్ల ఆధ్వర్యంలో ఆకర్షనీయమైన నృత్య ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 12న శిల్పారామంలో పులివెందుల మహాలక్ష్మీ ఫర్టిలైజర్స్ యజమాని మనోహర్ సహకారంతో సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు చుక్కల ముగ్గులు పోటీలను నిర్వహిస్తామన్నారు. ముగ్గుల పోటీల్లో పాల్గొనదలిచిన వారు 12వ తేది సాయంత్రం 3 గంటల నుంచి 4 గంటల్లోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు.13 తేదీ భోగి మంటలు, ప్రముఖ ఇంద్రజాల మాంత్రికుడు ఉపేంద్ర నేతృత్వంలో ఇంద్రజాల ప్రదర్శన.(సాయంత్రం 6.00గంటల నుంచి 7.30గంటల వరకు) ఉంటుందన్నారు. 14వ తేదీ హరిదాసుల సంక్రాంతి ప్రదర్శన, సాయంత్రం 4నుంచి గాలిపటాల ఎగురవేసే కార్యక్రమం, అనంతరం మాస్టర్ శర్వన్, ఎస్‌కె ఫిలిం స్టూడియో,వారి ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు,"విద్యాదీపం" సినిమా నుంచి పాట విడుదల కార్యక్రమం ఉంటుందన్నారు. 15వ తేదీ జె. సాయి వెంకట రవి తేజా, సాయి ఆక్వా బోటింగ్ వారి సహకారంతో మాస్టర్ రాజా, శ్రీ రాజా కళా నిలయం, పులివెందుల చిన్నారుల ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. పులివెందుల పట్టణ, పరిసర గ్రామీణ ప్రజలు ఈ సంక్రాంతి సంబరాలలో పెద్దఎత్తున పాల్గొనాలని కోరారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

విశాలాంధ్ర-తొండూరు: తొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మల్లెలలో ఇంటింటా ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించి నీటి నిల్వలలో అబేట్ పిచికారి చేసి ప్రజలకు, మలేరియా, డెంగ్యూ వ్యాదుల గురించి అవగాహన కల్పించినట్లు మలేరియా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఆరోగ్య కార్యకర్తలు ప్రతి గ్రామాన్ని సందర్శించి జ్వరం ఉన్న వారికి రక్తపుతలు సేకరించి వారానికి రెండు సార్లు ల్యాబ్ అందజేస్తామన్నారు. ప్రతి శుక్రవారం తప్పని సరిగా డ్రైడే పాటించాలని, ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రజలకు ఎవ్వరికైనా జ్వరం వచ్చినట్లు అయితే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి రక్త పరీక్షలు చేయించాకోవాలన్నారు. నీటి తొట్లు, నీటి డ్రమ్ములు పై మూతలు ఉంచాలని, దోమకాటుకు గురికాకుండా దోమ తెరలు వాడాలన్నారు. దోమ కాటు వలన మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు వస్తాయి కాబట్టి జాగ్రత్తలు పాటించాలి అని సిద్దయ్య అన్నారు. కార్యక్రమములో ఆరోగ్య కార్యకర్త వరలక్ష్మి ఆశా కార్యకర్తలు సరళ, జ్యోతి పాల్గొన్నారు.

ఆలయానికి అభివృద్ధి దాతలకు సన్మానం :ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : ప్రముఖ పుణ్యక్షేత్రమైన వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయం పరిధిలో ఉన్న కనుమ పోలేరమ్మ ఆలయం వద్ద రేకుల షెడ్డు నిర్మానించిన దాతలు, భీమినేని రంగయ్య, భీమినేని విష్ణువర్ధన్, భీమినేని ప్రసాద్ భాస్కర్ నాయుడు, మోదుపల్లె సుబ్బరాయుడు,సోంపల్లె రమేష్‌లకు వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయ సమీపంలో ఆలయ ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ ఆధ్వర్యంలో సన్మానించారు అనంతరం బ్రహ్మంగారి ప్రత్యేక పూజలు అభిషేకాలు కార్యక్రమం చేపట్టి తీర్థ ప్రసాదాలను అందజేశారు ఈ సందర్భంగా ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి ఎవరైనా సహకరించి దినం దినం అభివృద్ధి చెందే విధంగా దాతల ముందుకు వచ్చి అభివృద్ధికి పాటు పడాలని భూత భవిష్యత్ వర్తకాలాన్ని భక్తులకు తెలియజేసిన మహా కాలజ్ఞాని వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయ అభివృద్ధికి అందరూ సహకరించాలని దాతలు ముందుకు వచ్చే ఇంకా ముందుకు ఆలయాన్ని మరింత అభివృద్ధి కోసం కృషి చేస్తానని దాతలు పుర ప్రజలు ముందుకు రావాలని ఆయన కోరారు కార్యక్రమంలో ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాడిరైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి :ఎమ్మెల్యే, ఛైర్మన్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : సమాజంలో పాడిరైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే అరవ శ్రీధర్,కడప కుడ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మెన్ తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి పేర్కొన్నారు. శనివారం రెడ్డివారిపల్లి గ్రామపంచాయితీ కేంద్రంలో ఉపాధి హామీ, పశుసంవర్ధకశాఖ సమన్వయంతో రూ.2,30,000తో నిర్మించిన మిని గోకులం షెడ్డును ఎమ్మెల్యే, ఛైర్మన్ ప్రారంబించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా పాడిరైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అధిక నిధులు ఖర్చు చేసి వారి సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు.మిని గోకులం షెడ్ల వలన పాడి పశువులు వానకు తడవకుండా, ఎండకు వడదెబ్బ తగలకుండా కాపాడుకోవచ్చన్నారు. నియోజకవర్గంలోని 5 మండలాలు రైల్వేకోడూరు ఓబులవారిపల్లి చిట్వేల్ పుల్లంపేట పెనగలూరు మండలాలలో అనేక మిని గోకులం షెడ్లను ప్రారంబించామన్నారు.ఈ కార్యక్రమంలో తాతంశెట్టి నాగేంద్ర, ముక్కా సాయి వికాస్ రెడ్డి, పోతురాజు నవీన్, నార్జాల హేమరాజ్, కట్టా గుండయ్యనాయుడు, సంగరాజు రవికుమార్ రాజు, పగడాల వెంకటేష్, చంద్రశేఖర్, ఎంపిడిఓ సిహెచ్ నాగార్జునరావు, ఎపిఓ మృత్యుంజయనాయుడు, సవరం చలపతి, మునీశ్వర, అంకిపల్లె భువనేశ్వర్, కొమరాల రాజశేఖర్,నాగోలు అమర్ నాథ్, ముత్యాల కిషోర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. ఎక్కడ ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ నవీన్ బాబు వారి సిబ్బంది సుధాకర్ రాజు, బాబురెడ్డి,శంకరయ్య, రాజేంద్ర తదితరులు కార్యక్రమాలు ప్రశాంతంగా కొనసాగేటట్లు విదులు నిర్వహించారు.

పాడి రైతులకు అండగా ప్రభుత్వం : రితీష్ రెడ్డి

విశాలాంధ్ర -అట్లూరు: పాడి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త రితీష్ రెడ్డి స్పష్టం చేశారు. అట్లూరు గ్రామంలో రైతు అట్లూరునీటి సంఘం అధ్యక్షుడు బోవిల్ల. శివరా రామిరెడ్డి నిర్మించుకున్న మినీ గోకులం షెడ్డును తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త రితీష్ రెడ్డి, ఎంపీపీ రమాదేవి, ఎంపీడీవో భాస్కర్ బాబు,సర్పంచ్ ఎల్లమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి, మండల క్రియాశీలనాయకులు అరవ శ్రీనివాసులు రెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు జై కృష్ణారెడ్డి , యువ నాయకుడు బోవిల్ల విష్ణువర్ధన్ రెడ్డిలతో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రితిష్ రెడ్డి మాట్లాడుతూ పల్లె పండుగ కార్యక్రమం క్రింద రాష్ట్రవ్యాప్తంగా ఉపాధి హామీ నిధులతో రోడ్లు, కాలువలు, పశువుల షెడ్ల నిర్మాణ పనులను చేపట్టారన్నారు. 2పశువులు ఉన్నవారికి రూ 1.15 లక్షలు,4 పశువులు ఉన్నవారికి రూ 1.85 లక్షలు,6 పశువులు ఉన్న వారికి రూ 2.30 లక్షల విలువైన మినీ గోకులం షెడ్లను 90% రాయతీతో మూడు కేటగిరీలుగా రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. అదేవిధంగా కోళ్లు, గొర్రెలు, మేకల సంఖ్యను బట్టి పెంపకం దారులకు కూడా 70% రాయితీతో గోకులం షెడ్లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ప్రతి కుటుంబం నుంచి ఒక వ్యాపారవేత్త తయారు కావాలన్నది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని రితీష్ రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో పాడి పరిశ్రమపై ఆధారపడిన రైతులను ప్రోత్సహించి వారికి అవసరమైన షెడ్ల నిర్మాణంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. సంక్రాంతి అంటేనే పశువుల పండుగని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. అందుకు సంక్రాంతి లోకే వీటిని అందుబాటులోకి తెచ్చే చర్యలలో భాగంగా పండుగ వాతావరణం లో ప్రజా ప్రతినిధుల సమక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభోత్సవాలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జై చంద్ర, ఈసీ సుధాకర్ ,బద్వేల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకి రిషికేశవ, ఎంపీపీ ఇంచార్జ్ రెడ్డయ్య, డీలర్ గంగిరెడ్డి, నర్సారెడ్డి, చిలిపి కృష్ణారెడ్డి, మస్తాన్ యాదవ్, పరమేష్ యాదవ్, ఈశ్వర్ రెడ్డి, పొత్త పి.పెంచలయ్య, పొత్తపి. నరసింహ కళాశాల ఏవో సుధాకర్ రెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉద్యమ నాయకుడు వడ్డే ఓబన్న ఘన నివాళి

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : ఉద్యమ నాయకుడు తెల్లదొర లేక గుండె లొగుబులు పుట్టించిన వీరుడు వడ్డే ఓబన్న జయంతి కార్యక్రమాన్ని బ్రహ్మంగారిమఠం వడ్డే సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వడ్డే సంఘం నాయకులు మల్లెలం బాలకృష్ణ గంప నాగరాజు మరో కొంతమంది కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు పిల్లలకు వృద్ధులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమ నాయకుడు తెల్ల దొరలకు గుండెల్లో గుబులు పుట్టించిన వడ్డే ఓబన్న అనే పాలేగాడి జయంతి జరుపుకోవడం సంతోష్కారం ఉందని రాష్ట్రవ్యాప్తంగా ఆయనను స్మరించుకొని వడ్డే సంఘాలు ఆధ్వర్యంలో ఆయన జయంతిని ఘనంగా నిర్వహించారు. పేదవారిగా గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం వడ్డే కుటుంబాలను ఆదుకుండే విధంగా చూడాలని కోరుతున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లెల శ్రీనివాసులు మల్లెల వెంకటరమణ బత్తల వెంకటనారాయణ పలు సంఘాల నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరూ సంక్రాంతిని ఆనందంగా జరుపుకోవాలి :మాజీ ఎమ్మెల్యే రెడ్డప్పగారి రమేష్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లి : ప్రజలందరూ సంక్రాంతిని ఆనందంగా జరుపుకోవాలని వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రెడ్డప్పగారి రమేష్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలం లోని స్థానిక రమేష్ రెడ్డి నివాసంలో అన్న మయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీపీలు అంబాబత్తిన రెడ్డయ్య, తిమ్మిరెడ్డి ఉమాపతి రెడ్డిలు ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు దప్పేపల్లి సిద్ధారెడ్డి,రంగారెడ్డి, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, సర్పంచ్‌లు వెంకట నారాయణరెడ్డి, సిద్ధక నాగిరెడ్డి, రమణయ్య, జనార్దన్ రెడ్డి, గడ్డం కళ్యాణి ప్రభాకర్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు దస్తగిరి, శంకర్ నాయుడు, జగన్మోహన్ రెడ్డి, లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచులు భువనేశ్వర్ రెడ్డి, సుబ్బరాజు, దుర్గయ్య, మాజీ ఎంపిటిసి రామ్మోహన్ శెట్టి, మైనార్టీ నాయకులు చాన్ బాషా, జాకీర్, బాబ్జాన్, మహమ్మద్ హుస్సేన్, జాబీర్, వైయస్సార్సీపీ నాయకులు రవి రెడ్డి, బాలకృష్ణారెడ్డి, మల్ రెడ్డి, సైమన్ రాజ్, నారాయణరెడ్డి, బంద్రెడ్డి శంకర్ రెడ్డి, నారద, సంజీవరెడ్డి, రవి ఆచారి, అశోక్ రెడ్డి, లక్ష్మిరెడ్డి, విశ్వనాథం, వేమిరెడ్డి రంగా రెడ్డి, పప్పిరెడ్డి జయచంద్రారెడ్డి, తాటికుంట్ల ధర్మారెడ్డి, పచ్చిపాల ధర్మారెడ్డి, రాఘవ రెడ్డి, తోపిరెడ్డి గోపాల్ రెడ్డి, మర్రెడ్డి, సభాపతి నాయుడు, సుబ్బరాయుడు, వాసుదేవుడు,వెంకటరమణ,రమణయ్య,శంకర్‌రెడ్డి,జీవన్‌రెడ్డి,బాబు,వైసీపినేతలుపాల్గొన్నారు

అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : సంక్రాంతి పండుగకు ఎవరైనా కోడిపందేలు గానీ గ్యాంబ్లింగ్ కానీ నాటు సారా తదితర ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు పాల్పడినట్లయితే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని లక్కిరెడ్డిపల్లి ఎస్.ఐ. రవీంద్రబాబు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని దప్పేపల్లి గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించారు. మండలంలో మఫ్టీలో, యూనిఫాంలో పోలీసు వారిని స్పెషల్ పార్టీలు రూట్ మొబైల్స్ ఏర్పాటు చేశామన్నారు. ఎక్కడైనా పర్మిషన్ తీసుకున్నాము అని చెప్పి మిమ్మల్ని మోసగించే ప్రయత్నం చేసిన అటువంటి మాటలను ఎవరు విని మోసపోవద్దు అన్నారు. మండలంలో సాంఘీక కార్యక్రమాలు జరిగిన అసభ్యకరమైన డాన్సులు జరిగిన పోలీసు వారికి 9121100555 నెంబర్‌కు సమాచారం అందించాలన్నారు.

బ్రిటిష్ వారిపై తిరగబడ్డ మొదటి యుద్ధ వీరుడు వడ్డే ఓబన్న

విశాలాంధ్ర- రాయచోటి రూరల్ : ఆంగ్లేయులు మన దేశాన్ని ఆక్రమించుకొని అన్ని రంగాలలోని ప్రజలను దోపిడీ చేస్తున్న సమయంలో దేశంలోనే మొట్టమొదటి సారిగా సాయుధ సైన్యాన్ని నిర్మించి బ్రిటిష్ వారిపై తిరగబడ్డ మొట్టమొదటి యుద్ధ వీరుడు వడ్డే ఓబన్న అని అన్నమయ్య జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్ రావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా కలెక్టరేట్లో ఉదయం 10 గంటలకు బీసీ సంక్షేమ అధికారి సురేష్ బాబు నేతృత్వంలో స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి సత్యనారాయణ మాట్లాడుతూ మొదటి తరం భారత స్వాతంత్రం పోరాటంలో భాగంగా బ్రిటిష్ వారిపై సాయుధ పోరాటం చేయడానికి కర్నూలు జిల్లాలోని నల్లమల ఫారెస్ట్ ఏరియా ప్రాంతంలోని వడ్డెరలను బోయలను చెంచులను 9వేల మందికి పైగా సాయుధ సైన్యానికి వడ్డే ఓబన్న నాయకత్వం వహించారు. ఏపీ వడ్డెర విద్యావంతుల వేదిక వ్యవస్థాపకులు, లీగల్ అడ్వైజర్ న్యాయవాది టీ. ఈశ్వర్ మాట్లాడుతూ సిపాయిల తిరుగుబాటు కంటే పది సంవత్సరాలు ముందే సైరా నరసింహారెడ్డి నేతృత్వంలో వడ్డే ఓబన్న సైన్యాధ్యక్షుడుగా ఉండి పోరాడారన్నారు.వడ్డే ఓబన్నను అంతమొందించడానికి దేశంలోని ఇతర ప్రాంతాలలో ఉన్న బ్రిటిష్ సైన్యాన్ని కర్నూలు ప్రాంతానికి రప్పించి నల్లమల అటవీ ప్రాంతంలో తన సైన్యంతో పాటు రహస్యంగా ఉన్న వడ్డే ఓబన్నను బ్రిటిష్ సైన్యం హతమార్చిందని , 39 సంవత్సరాల వయసులోనే ఆయన వీర మరణం పొందాడన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఉదయ విద్యావంతుల వేదిక రాష్ట్ర కన్వీనర్ చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మారుతి శంకర్, ఉపాధ్యక్షులు కుంచపు రెడ్డయ్య చల్లారెడ్డయ్య విజయనగరం రామకృష్ణ, చిన్నప్ప, జీవానందం, సంబేపల్లి బివి రమణ, నాగార్జున, శ్రీరాములు, పెమ్మాడపల్లి సర్పంచ్ వాసు, మాజీ సర్పంచ్ బసయ్య, విద్యావంతుల వేదిక రవిశంకర్, డాక్టర్ లక్ష్మి ప్రసాద్, బాలకృష్ణ, ఎంఆర్పిఎస్ నాయకులు రామాంజనేయులు భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లం తాతయ్య, బీసీ నాయకుడు ఎడగొట్టు నాగేశ్వరరావు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోటేశ్వరరావు గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విశ్వనాథ నాయక్, రజక సంఘం జిల్లా అధ్యక్షులు రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు రమణ నాగేంద్ర, న్యాయవాది ఆనంద్ కుమార్, హుమాయున్ భాష, డి.నాగ ముని నాగార్జున బీసీ సంక్షేమ శాఖ అధికారులు గాలివీడుకి చెందిన విద్యావంతుల వేదిక నాయకుడు బత్తల భాస్కర్, పవన్రప్రజా సంఘాలు కార్యకర్తలు ప్రసంగించారు.

మినీ గోకులాలు ప్రారంభించిన భూపేష్ సుబ్బరామిరెడ్డి

విశాలాంధ్ర-ముద్దనూరు : ఉపాధి హామీ పథకంలో నిర్మించిన మినీ గోకులాలు ప్రారంభోత్సవంలో భాగంగా ముద్దనూరు మండలం నొస్సంవారి పల్లెలో నిర్మించిన లబ్ధిదారు సారెడ్డి వెంకట సుబ్బమ్మగారి మినీ గోకులం ప్రారంభించిన జమ్మలమడుగు నియోజవర్గం టీడీపీఇన్చార్జ్ చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బరామిరెడ్డి. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ముకుంద రెడ్డి, ఏపీ.ఓ గంగయ్య,ఈ సి ఉజ్వల రెడ్డి, వెటర్నరీ డాక్టర్ హిమబిందు, పంచాయతీ కార్యదర్శి సౌభాగ్య లక్ష్మి, ఉపాధి హామీ సిబ్బంది, మండల నాయకులు, ప్రజలు, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

కళ్యాణ మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రామాపురం : మండలములోని కంబరాయుని గుట్టపైన వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మహావిష్ణువు కళ్యాణ మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్ రెడ్డి పాల్గొన్నారు. శనివారం ఉదయం శ్రీ మహా విష్ణువుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ ముక్కోటి బసిరెడ్డి, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పాడి రైతుల సంక్షేమం కోసం విశేష కృషి

విశాలాంధ్ర- నందలూరు : పాడి రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని మేడా విజయ శేఖర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఉదయం మండలంలోని టంగుటూరు గ్రామపంచాయతీలో నూతనంగా నిర్మించిన మినీ గోకులమ్ (పశువుల షేడ్) ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా పాడి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అధిక నిధులు ఖర్చు చేసి వారి సంక్షేమానికి కృషి చేయడం జరుగుతోందన్నారు. పశుసంవర్ధక శాఖ, ఉపాధి హామీ అధికారులు సమన్వయంతో నియోజకవర్గానికి మంజూరైన మినీ గోకులాలను త్వరితగతిన పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాధాకృష్ణ, ఏపీఓ ఢిల్లీ బాబు, సర్పంచ్ మొయినుద్దీన్, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షురాలు షర్మిల,మాజీ ఎంపీటీసీ పఠాన్ అక్బర్ ఖాన్, తెదేపా నాయకులు గుజ్జల ఈశ్వరయ్య, నీటి సంఘం అధ్యక్షులు గాజుల రమేష్ బాబు, పఠాన్ నాసిర్ ఖాన్, ఎస్సీ నాయకులు జ్యోతి భాస్కర్, పగడాల బాల నరసింహులు, మైనార్టీ నాయకులు నిజాముద్దీన్, ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నీట్‌లో మెరిట్ విద్యార్థులకు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - రామాపురం : 2024 విద్యా సంవత్సరంలో నిర్వహించిన నీట్ మెడిసిన్ ఇంజనీరింగ్ ఎంట్రన్స్ పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన అన్నమయ్య జిల్లా విద్యార్థిని విద్యార్థులకు సద్గురు దుర్గ మాతాజీ గంగిశెట్టి రంగనాయకమ్మ ఎడ్యుకేషనల్ సేవా సమితి ఆధ్వర్యంలో ఏడాదికి 10000 చొప్పున నాలుగు సంవత్సరాలు ఆర్థిక సాయం (స్కాలర్షిప్) అందజేస్తామని ఎడ్యుకేషన్ సొసైటీ నిర్వహులు టీవీ సత్యమయ్య ఒక ప్రకటనలో తెలిపారు. 20బి012025 లోపల మీ ర్యాంక్ కార్డు అడ్మిషన్స్ స్లిప్ ఆధార్ కార్డు తీసుకొచ్చి కలవవలసినదిగా కోరారు. మరిన్ని వివరాలకు 9441 402901 నెంబర్ ఫోన్ చేసి సంప్రదించవచ్చన్నారు.

పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం కార్యక్రమం రద్దు

విశాలాంధ్ర-రాయాచోటి: సోమవారం 13వ తేదీన భోగి (ప్రభుత్వ సెలవు దినం) పండుగ అయినందున ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమంను రద్దు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ఐపియస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున అర్జీదారులు సుదూర ప్రాంతాల నుండి వ్యయ, ప్రయాసాలతో జిల్లా పోలీస్ కార్యాలయంలోని జిల్లా ఎస్పీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి రావొద్దని తెలిపారు. జిల్లా ప్రజలు ఫిర్యాదుదారులు ఈ విషయాన్ని గమనించగలరని జిల్లా ఎస్పీ తెలియజేశారు.

హరిత హోటల్ ను ప్రైవేటు లాడ్జిగా మార్చిన ఏపీ టూరిజం అధికారులపై చర్యలు తీసుకోవాలి-సిపిఐ డిమాండ్

విశాలాంధ్ర- బద్వేలు : తెలుగు కవులలో ప్రఖ్యాతి పొందిన రచయిత మొల్లమాంబ జన్మించిన గోపవరంలో ఆంధ్రప్రదేశ్ టూరిజం శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హరిత హెూటల్ గత కొంతకాలంగా నిరుపయోగంగా మారి శిథిలావస్థకు చేరుతున్న సందర్భంలో తక్షణమే ఆ టూరిస్ట్ హెూటల్‌ను ఉపయోగములకు తీసుకురావాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) గోపవరం మండల సమితి ఆధ్వర్యంలో శనివారం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ మాట్లాడుతూ ఏపీ టూరిజంలో పనిచేస్తున్నటువంటి హరిత హెూటల్ ప్రయాణికులకు పర్యాటకులకు మరియు స్థానిక ప్రజలకు ఉపయోగపడలే తప్ప సెంచరీ ఫ్యాక్టరీలో పనిచేస్తున్నటువంటి కార్మికులకు ప్రైవేటు వ్యక్తులకు ఒక లాడ్జిగా వాడుకోవడం అనేది చాలా దుర్మార్గమైన చర్య అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మొల్లమాంబ జన్మించిన ఈ గ్రామంలో ఎంతో చరిత్ర ఉందని అలాంటి ఆనవాలను ఈరోజు అధికారుల నిర్లక్ష్యం కారణంగా మాసిపోయే ప్రమాదం ఉందని తక్షణమే ఈ హరిత హెూటల్ ప్రజా అవసరా లకు ఉపయోగించాలని ఇప్పటికే ఆ ప్రాంతమంతా విపరీతంగా చెట్లు పెరిగి, జంతువుల మలి నాలతో

నిండిపోయిందని కిటి కీలు, తలుపులు పగిలిపోయి కుర్చీలన్నీ నిరుపయోగంగా ఉన్నాయని గార్డెన్ లో ఉన్న వస్తువులన్నీ విరిగిపోయినాయని తక్షణమే ఈ హరిత హెూటల్ ప్రారంభించి ప్రజా అవసరాల కోసం ఉపయోగించాలని ఒక పర్యాటక ప్రాంతంగా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి తగు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పెంచలయ్య ఏరియాకార్యవర్గ సభ్యులు పి.వి రమణ మండల నాయకులు షేక్ ఖాదర్ బాషా, వెంకటయ్య ఓబులేసు, పెంచలయ్య శివ లక్ష్మయ్య నరసింహ సుబ్బరాయుడు బాల ఓబులేసు రాజేష్, సంటయ్య నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతులు మినీ గోకులాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-రామాపురం : గ్రామీణ ప్రాంతాల్లో పాడి రైతుల కోసం కూటమి ప్రభుత్వం గోకులం షెడ్లను ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆయన

ముఖ్యఅతిథిగా హాజరై శుక్రవారం మండలం కల్పనాయుని చెరువు పంచాయతీలోని మూలపల్లి. సరస్వతి పల్లె గ్రామంలో రైతుల ఏర్పాటుచేసిన గోకులం షెడ్లను ప్రారంభించారు. అంతకుముందు టిడిపి నాయకుడు రేఖ ఆంజనేయులు బ్రదర్స్ ఏర్పాటుచేసిన తేనేటి విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోకులం షెడ్ నిర్మాణం త్వరగా పూర్తిచేసి నందుకు రైతులను అభినందించారు. ప్రతి పాడి రైతుకు షెడ్డు నిర్మాణం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలియజేశారు. గోకులాలు షెడ్ల మంజూరుకు కృషి చేసిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం గువ్వల చెరువులో మండల మైనార్టీ టిడిపి నాయకుడు అజాం తండ్రి జమ్రుత్ ప్రమాదంలో కిందపడి చికిత్స చేయించుకుని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఆయన్ను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జాషువా రాజంపేట టిడిపి పార్లమెంట్ ఉపాధ్యక్షుడు గడికోట భాస్కర్ రెడ్డి చంద్రమౌళి. రేఖం ఆంజనేయులు బ్రదర్స్. చెన్న కృష్ణారెడ్డి. రెడ్డి కుమార్. భాస్కర్ రెడ్డి. తిమ్మారెడ్డి. సురేంద్ర నాథ్ రెడ్డి దేవదర్శన్ రెడ్డి చిలేకంపల్లి శివారెడ్డి. శివశంకర్ రెడ్డి మండల మైనార్టీ నాయకుడుఅజాం. చిట్టి. లోకేష్. సరస్వతి పల్లి సర్పంచ్ మునీర్ భాష. అన్నయ్య. చెన్నూరు బాబు. ఆదినారాయణ. నాగరాజు. నాయకులు ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విజ్ డమ్ సిబిఎస్ఇ స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండలం రెడ్డివారిపల్లి గ్రామపంచాయితీ పరిధిలోని గాంధీనగర్ విజ్ డమ్ సిబిఎస్ఇ స్కూల్ లో శనివారం విజ్ డమ్ విద్యా సంస్థల ఛైర్మన్ డాక్టర్ టి ప్రదీప్ అధ్యక్షతన ముందస్తు సంక్రాంతి సంబరాలు అత్యంత వైభవంగా జరిగాయి. విద్యార్థుల తల్లులకు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ వెరోనిక రెడ్డి చేతుల మీదుగా ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ప్రదీప్ మాట్లాడుతూ పండుగలే మన సంస్కృతికి ప్రాణం, ఇవి వేదాలు మనకు అందించిన మహా ప్రసాదం అన్నారు. హరిదాసు, సోది చెప్పే మహిళ, రైతులు, గొబ్బెమ్మ, కర్రసాము, విద్యార్థులు వివిధ వేషధారణలు వేసి చూపరులను ఆకట్టుకున్నారు. సంక్రాంతి విశిష్టతను వివరించి పిల్లలను రేగి పండ్లతో ఆశీర్వదించారు. అడ్మిన్ డైరెక్టర్ టి మదన్ మోహన్, ప్రిన్సిపాల్ టి ప్రియాంక, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు ముందస్తు సంక్రాంతి సంబరాలలో పాల్గొన్నారు.

రామంజులు రెడ్డి భౌతిక కాయానికి నివాళులర్పించిన లక్ష్మీప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-సంబేపల్లె: మండలంలోని నారాయణరెడ్డిపల్లి గ్రామం పొన్నెల్లవాండ్లపల్లికి చెందిన ఎర్రదొడ్డి రామాంజులు రెడ్డి మృతి చెందడంతో ఆయన భౌతిక కాయానికి శనివారం రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి నివాళులర్పించారు. టిడిపి నాయకులుఎర్రదొడ్డి రంగారెడ్డి సోదరుడు ఎర్రదొడ్డి రామాంజుల్ రెడ్డి స్వగృహానికి వెళ్లి భౌతికకాయాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఎర్రదొడ్డి రామాంజులు రెడ్డి అందరితో కలిసి మెలిసి ఉండేవారని ఆయన మృతి చెందడం చాలా బాధాకరంగా ఉందన్నారు.

బ్రిటిష్ పాలకులకు వెన్నుచూపని ధైర్యశాలి వడ్డే ఓబన్న

విశాలాంధ్ర-గాలివీడు: ఆనాటి బ్రిటిష్ పాలకులకు వెన్ను చూపని వీరుడు ధైర్యశాలి వడ్డే ఓబన్న అని మండల వడ్డెర సంఘం నాయకులు నాగేశ్వరరావు, శ్రీనివాసులు, జయరాములు కొనియాడారు. శనివారం స్థానిక మండల కేంద్రంలో వడ్డెర సంఘం నాయకులు బండల శ్రీనివాసులు ఆధ్వ

ర్యంలో ఘనంగా వడ్డే ఓబన్న జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, నాగేష్, భోగేశ్వరయ్య, మేస్త్రి రమణ ,జయరాం, జగన్నాథ, శివశంకర్, శివ, ఆంజనేయులు ,బాలాజీ, వీరాంజనేయులు రమేష్, నాగరాజు, రామేశ్వర, తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

విశాలాంధ్ర-రామాపురం : సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలో అసాంఘి కార్యక్రమాలకు కోడిపందాలు జూదం లాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వెంకట సుధాకర్ రెడ్డి హెచ్చరించారు స్థానిక పోలీస్ స్టేషన్లో శనివారం ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా పోలీసులు కొంతమంది మఫ్టీలో కొంతమంది యూనిఫాంలో తిరుగుతుంటారని కోడి పందాలు గాని గ్యాంబ్లింగాని అసభ్యకర డాన్సులు ఎలాంటి ఆ సాంఘిక కార్యక్రమాలు నిర్వహించిన చట్టవరంగా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. పండుగ రోజున కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలు పాల్పడి కేసుల్లో ఇరుక్కుని ఇంటిల్లిపాది బాధపడద్దని ఆయన హెచ్చరించారు. గ్రామాలలో ఎక్కడైనా అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నట్లు తెలిసినవారు పోలీసులకు గాని 9121100558 నంబర్‌కు సమాచారం అందించాలని వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

భాజపా మండల శాఖ అధ్యక్షుడిగా రుద్రరాజు భాను ప్రకాష్ రాజు

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఒంటిమిట్ట మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడిగా ఉన్నటువంటి బాలరాజు శివరాజు పదవి కాలం ముగియడంతో నూతన మండల శాఖ అధ్యక్షుడిని ఎన్నుకునేందుకు శనివారం ఒంటి మిట్టలో భారతీయ జనతా పార్టీ సమా వేశం జరిగింది. ఈ సమావేశంలో బిజెపి కార్యకర్తల అభిప్రాయం మేరకుమండల అధ్యక్షుడిగా రుద్రరాజు భాను ప్రకాష్ రాజు పేరును బాలరాజు శివరాజు ప్రతి పాదించారు. ఇంకెవరు అధ్యక్షుడిగా పోటీ పడకపోవడంతో భాను ప్రకాష్ రాజును భాజపా మండల శాఖ అధ్యక్షుడిగా ఎన్నికైనట్లు పోలింగ్ అధికారిగా వ్యవహరించిన గంగిరెడ్డి తెలిపారు. భాను ప్రకాష్ రాజు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీని మండలంలో విస్తృత పరిచేందుకు పెద్దల సహకారంతో పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పేరూరు కొండయ్య బిజెపి కార్యకర్తలు పాటూరు సాయి గంగాధర్ రెడ్డి జగదీష్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు పాటూరు సాయి గంగాధర్ రెడ్డి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 15 చెయ్యేరంతా సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-నందలూరు : మండలంలోని చేయ్యేటిలో ఈనెల 15వ తేదీన చెయ్యేరంతా సంక్రాంతి సంబరాలు నిర్వహించనున్నట్లు కార్యక్రమ నిర్వాహకులు గుండు మల్లికార్జున్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ 15 తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు ఎద్దుల బండ్ల పోటీలు, మూడున్నర గంటలకు డ్యాన్స్ బేబీ డాన్స్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. విజేతలకు విలువైన బహుమతులను అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

రాష్ట్ర మహాసభల గోడ పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఈనెల 24, 25, 26వ తేదీల్లో విశాఖపట్నంలో జరగబోతున్న ఏబీవీపీ ఆంధ్రప్రదేశ్ 43వ రాష్ట్ర మహాసభల కరపత్రాలను గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాం గోపాల్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ ప్రొద్దుటూరు బాగ్ కన్వీనర్ వెంగళ శరణ్‌కుమార్, ఎస్ఎఫ్ఎస్ కన్వీనర్ వెంకటేష్, ఎస్ఎఫ్‌డి కన్వీనర్ నితిన్, వెంకటేశ్వర డిగ్రీ కాలేజ్ కరస్పాండెంట్ హరినారాయణ, కాలేజ్ కో ఆర్డినేటర్ గౌరిశంకర్, భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

పీలేరు లో ఘనంగా వడ్డెర ఓబన్న జయంతి ఉత్సవాలు

వడ్డెర్ల ను ఎస్టి జాబితాలో చేర్చాలి

విశాలాంధ్ర- పీలేరు :-వడ్డెర్లను ఎస్టీ జాబితాలో చేర్చాలని వడ్డెర సంఘం నాయకులు పేర్కొన్నారు. పీలేరులోని మార్కెట్ ఆవరణలో వడ్డెర్ల ఓబన్న జయంతి సందర్భంగా వారు వడ్డెర వోబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి కోటపల్లి బాబురెడ్డి పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ మన తెలుగువాడు, స్వాతంత్ర సమరయోధుడు తెలుగు నేలపై బ్రిటిషర్లను ఎదిరించి పోరాడిన వడ్డే వోబన్న ఆశయాలు కొనసాగించాలని, ఆయన అన్నారు.కూటమి ప్రభుత్వం వడ్డెర్ల ఓబన్న జయంతి ఉత్సవాలు అధికార లాంఛనాలతో జరపడం హర్షనీయమని, వడ్డెర్ల లను ఎస్టి కులంలో చేర్చాలని ఏళ్ల తరబడి వారు పోరాటం చేస్తున్నారని ఆయన తెలిపారు. వడ్డే ఓబన్న అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు స్పోర్ట్స్ మల్లి, పోలిశెట్టి సురేంద్ర, షామియానా జయన్న, మహిళా నాయకులు రమాదేవి, పీలేరు మండల బీసీ అధ్యక్షులు అప్పు స్వామి, బండి సురేంద్ర, చిన్నప్ప, రేపూరి బాబు,చంద్రమ్మ, రమాదేవి, చలం పోట చంద్రస్వామి, చంద్రయ్య, ఆదినారాయణ, భాస్కర, క్రాంతి,రెడ్డప్ప, తదితరులు పాల్గొన్నారు.

బాషా ఆసుపత్రి స్కానింగ్ పరికరాలు

జిల్లా కేంద్రానికి తరలింపు

విశాలాంధ్ర- పీలేరు: -పీలేరు పట్టణంలోని భాషా ఆసుపత్రిలోని స్కానింగ్ పరికరాలను అధికారులు జిల్లా కేంద్రానికి తరలించారు.గతంలో ఈ ఆసుపత్రి నందు లింగనిర్ధారణ పరీక్షలు ఎక్కువగా కొనసాగేవి. పలు మార్లు మెడికల్ అధికారులు ఆసుపత్రికి ఆకస్మికంగా తనిఖీ చేసి ఆసుపత్రిపై పలు కేసులు నమోదు చేశారు. అయిన షరా మాములు గానే యధావిధిగా లింగనిర్ధారణ కొనసాగుతూనే ఉంది.పలు కేసులు ఉన్న దృష్ట్యా ఆసుపత్రిని అధికారులు సీజ్ చేశారు. ఈ నేపథ్యంలో శనివారం నేరుగా భాషా ఆసుపత్రిని సందర్శించి అక్కడ ఉన్న స్కానింగ్ పరికరాలను తీసుకొని జిల్లా కేంద్రానికి తరలించారు.

వడ్డే ఓబన్న జయంతిని అధికారికంగా ప్రకటించడం పట్ల హర్షం

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: తొలితరం స్వతంత్ర్య పోరాట సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అధికారిక పండుగగా నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేయడం పట్ల రాష్ట్రంలోని బీసీ సామాజిక వర్గాలు హర్షించదగ్గ విశయం అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అదనపు సెక్రెటరీ జనరల్ వెంకట కృష్ణయ్య యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఒక బీసీ వర్గానికి చెందిన నాయకుడిగా భారతదేశాన్ని బానిస సంకెళ్ల నుండి విముక్తి కల్పించేందుకు వడ్డే ఓబన్న గారి పోరాటాన్ని గుర్తించి గత 75సంవత్సరాలుగా మరుగున పడి ఉన్న ఒక బీసీ నాయకుని చరిత్ర వెలుగులోనికి తెచ్చి గౌరవించి ఆయన దేశానికి చేసిన సేవను నేటి సమాజం స్మరించుకునే విధంగా నిర్ణయం తీసుకున్నందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆంగ్లేయుల వెన్నుల్లో వణుకు పుట్టించిన యోధుడు వడ్డే ఓబన్న

ఎమ్మెల్యే షాజహాన్ బాషా

విశాలాంధ్ర-మదనపల్లె : ఆంగ్లేయుల వెన్నుల్లో వణుకు పుట్టించిన యోధుడు వడ్డే ఓబన్న అని ఎమ్మెల్యే షాజహాన్ కితాబిచ్చారు. వడ్డే ఓబన్న జయంతిని పురస్కరించుకొని శనివారం వడ్డెర సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో నిర్వహించిన బైక్ ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ భారతదేశాన్ని స్వాధీనం చేసుకోవాలనే ఆంగ్లేయుల కుట్రలని తిప్పికొట్టి, తన గుండె ధైర్యంతో వారి వెన్నుల్లో భయాన్ని పుట్టించారన్నారు. అటువంటి మహాయోధుడు వడ్డెర కులంలో జన్మించడం ఆ జాతికి గర్వకారణమన్నారు. వడ్డెరల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్దపీట వేస్తున్నారన్నారు. నియోజకవర్గంలో వడ్డెర కులస్తుల అభ్యున్నతికి తనవంతు సహకారం అందిస్తానన్నారు. ముఖ్యంగా వడ్డెర సంక్షేమ భవన నిర్మాణం కొరకు 10 కుంటల స్థలం, వడ్డెరల శ్రేయస్సు కోసం రూ.10 లక్షలు అందజేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం వడ్డెర ప్రముఖులు మాట్లాడుతూ వడ్డే ఓబన్న జయంతి వేడుకలకు హాజరై, హామీల వర్షం కురిపించిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా కృతజ్ఞతలు తెలియజేశారు. ఎమ్మెల్యే బడుగు, బలహీన వర్గాల పక్షపాతి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మదనపల్లె వడ్డెర సంఘం పట్టణ అధ్యక్షులు ఇడగొట్టి రెడ్డి శేఖర్ (డ్యాన్స్ రెడ్డెప్ప), బండి ఆనంద్, పద్మనాభం, గుణశేఖర్, తమ్మిశెట్టి రామకృష్ణ, రాజా, హెడ్మాష్టర్ రెడ్డెప్ప, పల్లపు రమేష్, మేస్త్రిలు శ్రీనివాసులు, నిమ్మనపల్లె సుధాకర్, శ్రీనివాసులు, హోటల్ శంకర, రేపన నాగరాజు, రేపన నాగేంద్ర, పూజారి అంజి, వాల్మీకి సంఘం ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు పులి శ్రీనివాసులు మరియు వడ్డెర కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అందరికి అండగా ఉంటాం అధైర్య పడకండి

ముఖ్యమంత్రి సహాయ నిధుల కింద చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర- పీలేరు : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సిఫారసు మేరకు,అనారోగ్యం, ప్రమాదాలు, మంచం పట్టిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద పీలేరు నియోజక వర్గంలో లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకున్నారు. మూడు చెక్కులు మంజూరు కావడంతో,లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి తమ స్వగ్రామం కలికిరి మండలం నగిరిపల్లిలో చెక్కులు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ కూటమి కార్యకర్తలకు ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని, ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు, హామీలు పూర్తిగా అమలు చేసే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.కూటమి కార్యకర్తలు అభిమానులు అందరికి ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని ఆయన తెలియజేశారు.పీలేరు నియోజవర్గ స్థాయిలో కూటమి కార్యకర్తలు నల్లారి అభిమానులు అధైర్య పడాల్సిన అవసరం లేదని, నాకు సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి అన్ని విధాల అండగా ఉంటానని, ప్రతి సమస్యకు పరిష్కార మార్గం చూపిస్తానని, ఆయన అన్నారు.

అనారోగ్యంతో మృతి చెందిన పలువురి

కుటుంబాలకు పరామర్శించిన ఎమ్మెల్యే నల్లారి

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు నియోజక వర్గం అనారోగ్యం తో మృతి చెందిన పలు కుటుంబ సభ్యులకు పరామర్శించిన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి.గుఱ్ఱంకొండ మండలం నడిమి కండ్రిక మాజీ సర్పంచ్ రఘునాథ్ రెడ్డి మృతి బాధాకరమని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.గుఱ్ఱం కొండ మండల టిడిపి అధ్యక్షులు జగదీష్ ఎమ్మెల్యే గారికి సమాచారం ఇవ్వడంతో స్పందించిన కిషోర్ కుమార్ రెడ్డి వారి స్వగ్రామం చేరుకుని పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరంవారి కుటుంబ సభ్యుల్ని ప్రగాఢ సానుభూతి తెలుపుతూ పరా మర్శించారు.అదేవిధంగా మొటుకు పల్లికి చెందిన చంటమ్మ, కలికిరి మండలం మహాలు చెందిన స్వామి కలకడ ఆంధ్రజ్యోతి విలేకరి రవి మాతృమూర్తి కు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. మీకు మీ కుటుంబ సభ్యులకు అందరికి అండగా ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి కార్యకర్తలు నల్లారి అభిమానులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులను సస్పెండ్ చేశారు సరే

అవినీతి తిమింగలాలను అరెస్టు చేసేది ఎప్పుడు

ప్రశ్నించిన సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టి ఎల్ వెంకటేష్

విశాలాంధ్ర- పీలేరు : పీలేరు గ్రామపంచాయతీ నిధులు దిగమింగిన అవినీతి తిమింగలాలు వైసిపి సర్పంచ్ హబీబ్ భాష, ఉప సర్పంచ్ జీనత్ షఫీను అరెస్టు చేసి కాజేసిన సొమ్మును గ్రామ పంచాయితీ ఖాతాలో జమ చేయాలని సిపిఐ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టిఎల్ వెంకటేష్ డిమాండ్ చేశారు. శనివారం పీలేరు మార్కెట్ యార్డ్ ఆవరణలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టీ ఎల్ మాట్లాడుతూ గడిచిన మూడున్నర సంవత్సరం కాలంలో పీలేరు గ్రామపంచాయతీ ఆఫీసు చరిత్రలో ఎన్నడు లేని విధంగా ముగ్గురు పంచాయితీ కార్యదర్శులను సస్పెండ్ చేయడం జరిగిందన్నారు. అందుకు ప్రధాన కారణం అయిన వైసిపి గ్రామ సర్పంచ్ , హబీబ్ భాషా, ఉప సర్పంచ్ అయిన జీనత్ షఫీ మీద ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆయన ప్రశ్నించారు. పీలేరు పట్టణం అభివృద్ధి చెందుతుందని బిల్డింగ్ నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నప్పటికీ ప్లానింగ్ అప్రూవల్ దాదాపు 120 అప్లికేషన్లకు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి అనుమతులిచ్చి డబ్బులు దోచుకున్న తిన్న పరిస్థితి కూడా ఇక్కడ ఉందన్నారు. సాక్షాత్తు జిల్లా గ్రామపంచాయతీ అధికారులే పీలేరు పంచాయతీ ఆఫీస్ లో ఆడిట్ చేసి దాదాపు కోటి 45 లక్షలు అవినీతి జరిగిందని నిరూపించి పంచాయితీ కార్యదర్శులను సస్పెండ్ చేసి గ్రామ సర్పంచులు యొక్క చెక్ పవర్ ను రద్దు చేసిన ఏమాత్రం సిగ్గుపడకుండా రాజ్యాంగంలోని ఆర్టికల్ 226 ప్రకారం చెక్ పవర్ ను అధికారులు రద్దు చేసిన దాని సవాలు చేస్తూ గౌరవ హైకోర్టును సంప్రదించిన కూడా హైకోర్టు మొట్టికాయలు వేస్తూ ఆ పిటిషన్ కొట్టి వేయడం జరిగిందన్నారు.ఈ ఇద్దరి గ్రామ సర్పంచ్ లకు సహకరించిన ముగ్గురు పంచాయితీ కార్యదర్శులు కూడా ఉద్యోగాలు లేక ఇబ్బందులు పడుతున్నార అన్నారు.కానీ ఈ అవినీతి కి పాల్పడ్డ సర్పంచుల తీరు మాత్రం ఏమాత్రం మారకుండా ఇప్పటికీ గ్రామపంచాయతీ ఆఫీసులో దళిత వర్గాలలో మంటలు పెడుతూ ఆ వచ్చే వెచ్చని సెగతో చలి కాసుకుంటు న్నారన్నారు. సంబంధిత అధికారులు కళ్లు తెరిచి అవి నీతికి పాల్పడిన గ్రామ సర్పంచుల పైన చర్యలు తీసుకునీ కాజే సిన సొమ్మును పంచా యితీ ఖాతాలో జమ చేపిం చాలని లేని పక్షంలో సిపిఐ ఆధ్వ ర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

కావలెను

గుర్రంకొండ 132/33 కె.వి. సబ్ స్టేషన్ ఏపి ట్రాన్స్‌కో యందు హైలీ స్కిల్డ్ వర్కర్‌గా పని చేయుటకు డిప్లమో ఎలక్ట్రికల్ లేదా బి.టెక్ (ఈఈఈ) యందు 50శాతం మార్క్స్ కలిగిన ఎస్సీ కేటగిరికి చెందిన అభ్యర్థి కావలెను. వయస్సు 35 సంవత్సరములలోపు వుండిన అభ్యర్థులు ఈ నెల 18వ తేదీలోగా క్రింది నెంబరుకు సర్టిఫికేట్స్‌తో సంప్రదించగలరు.

జి. భాస్కర్ రెడ్డి, కాంట్రాక్టర్,
97037 32540

పాడి రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

మదనపల్లి ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ భాష

విశాలాంధ్ర-మదనపల్లి: పాడి రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని మదనపల్లి ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ భాష తెలిపారు. శనివారం మండలంలోని నారిగానిపల్లి పంచాయతీ పూలకుంట్ల పల్లిలో ఎమ్మెల్యే షాజహాన్ భాష నూతనంగా నిర్మించిన మినీ గోకులం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని దీనికి నిదర్శనం ప్రస్తుతం జరుగుతున్న సంక్షేమము అభివృద్ధి అన్నారు. రాష్ట్రంలో రెండు వేల 500 మినీ గోకులాలను నిర్మించినట్లు చెప్పారు రామసముద్రం మండలానికి 29 మినీ గోశాల మంజూరు చేసినట్లు పేర్కొన్నారు ప్రారంభోత్సవ లో ఎంపీడీవో భాను ప్రకాష్ మండల పార్టీ అధ్యక్షుడు గౌని వారి విజయ్ కుమార్ గౌడ్, ఏపీవో గౌరీ శంకర్, ఏపిఎం సాంబశివ, జెఇ రెడ్డిశ్వర్ ,టెక్నికల్ అసిస్టెంట్ చిన్నప్ప సర్పంచ్ ఇంజిం వెంకటరమణ ,మాజీ సర్పంచులు శ్రీనివాసులు, వెంకటరమణ, పూలకుంట్లపల్లి నాగరాజ ,నాయకులు టేకుపల్లి రామ్మూర్తి, వెంకటరమణ, వికాస్ స్వామి,రంగాని వెంకటేష్, రెడ్డప్ప నాయుడు, లోకనాథ్ రాజు, సుబ్రమణ్యం రాజు, రమేష్ రెడ్డి, మట్లవారిపల్లి కృష్ణప్ప, ఆదర్శ పాఠశాల చైర్మన్ బాలాజీ, క అమర, లోకేష్ రెడ్డి సిబ్బంది కార్యకర్తలు పాల్గొన్నారు.

పలు వార్డులో పర్యటించిన కమీషనర్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మున్సిపల్ కమీషనర్ వి.మల్లికార్జున పట్టణ పర్యటనలో భాగంగా పలు వార్డులలో పర్యటించి పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. అందులో భాగంగా స్థానిక మైదుకూరు రోడ్డులోని ఎస్‌పిజి చర్చి వద్ద ఉన్న చెత్త పాయింట్‌ను పారిశుద్ధ్య కార్మికులచే తొలగించారు. రామేశ్వరంలోని కొత్తపల్లె కెనాల్‌లో చెత్త వేస్తున్నారని సమస్య తెలుపగా అక్కడికి వెళ్లి కెనాల్‌లోని చెత్తను పారిశుద్ధ్య కార్మికులతో తొలగించారు. కాలువలో చెత్త వేయకుండా అక్కడి ప్రజలకు తెలుపవలసిందిగా సంబంధించిన శానిటేషన్ విభాగం అధికారులకు ఆదేశించారు. మునిస్వామి కొట్టాలు మరియు రామేశ్వరం, అగ్రహారం మరియు పెద్దమ్మ చెట్టు తదితర ప్రాంతాలలో పర్యటించి పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్‌స్పెక్టర్ ఎం.గోవింద రెడ్డి పాల్గొన్నారు.

చైతన్య సంస్థలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-మదనపల్లె : చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలోని ముత్తు ఆంగ్ల మాధ్య పాఠశాలలో శనివారం ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు జరిగాయి. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంపీ ఆనందన్, అడ్మిన్ డైరెక్టర్ డాక్టర్ జీవీఎస్ బాబు, సంస్థ జనరల్ సెక్రటరీ కవిత రాణి, ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గిరిజమ్మాల్ తోపాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం కలిసి రంగవల్లులతో వేడుకలు ప్రారంభించారు. భోగి మంటలతో ఆశ్రమంలో ఉన్న గోవులకు పూజ చేసి సంబరాలు చేసుకున్నారు. పాత వస్తువులన్నీ భోగి మంటల్లో దహనం చేసి మంచిని, కొత్తదనాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కార్యదర్శి కవిత రాణి మాట్లాడుతూ సంక్రాంతి పండగను పట్టణాల్లో స్థిరపడిన పల్లెల వాసులందరూ తమ స్వగ్రామాలకు చేరుకుని కన్నుల పండగగా, కుటుంబ సమేతంగా జరుపుకునే తెలుగు వారి పండగ అన్నారు. రైతులు కష్టపడి పండించిన పంటను మొట్టమొదటి సారి దేవుడికి నైవేద్యం పెట్టి అందరూ క్షేమంగా సంతోషంగా ఉండాలని కోరుకుంటారని గుర్తు చేశారు. సంస్థ అడ్మిన్ డైరెక్టర్ డాక్టర్ జీవీఎస్ బాబు మాట్లాడుతూ మన సంస్కృతి, సాంప్రదాయాల పైన పిల్లలందరికీ అవగాహనా కల్పించాలని, సంక్రాంతి పండుగ సందర్భంగా (పెద్దలకు) పూర్వీకులకు బట్టలు పెట్టి ఇష్టదైవాన్ని ప్రార్థిస్తారని తెలిపారు. నేడు విదేశాల్లో ఉంటూ సంస్థ కోసం రూ.10,500లు విలువ చేసే బీరువా వితరణ చేసిన గౌతమ్, వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు మరియు సంక్రాతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రంగవల్లులు వేసిన వారికీ సంస్థ అధ్యక్షులు మరియు విశ్రాంత ఉపాధ్యాయులు రామకృష్ణతో కలిసి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందచేశారు. అలాగే దాతలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

వైసీపీ పట్టణ అధ్యక్షులుగా భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్ రెడ్డిని నియమిస్తూ పార్టీ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ పదవి ఇవ్వడమే కాకుండా, పట్టణ అధ్యక్షులుగా నన్ను నియమించినందుకు మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికి, మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు ప్రసాద్‌రెడ్డికి, పార్టీ నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతూ పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి పేర్కొన్నారు.

రఘురాం రెడ్డి మృతికి సంతాపం తెలిపిన ఎమ్మెల్యే కిషోర్

విశాలాంధ్ర-మదనపల్లి: మండలం నడిమి కంద్రిక గ్రామం మాజీ సర్పంచ్ రఘురాం రెడ్డి మృతి చెందడంతో పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి నడిమి కంద్రిక గ్రామం చేరుకుని రఘురాం రెడ్డి మృతికి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రఘురాం రెడ్డి మంచి వ్యక్తిత్వం కలిగిన వ్యక్తిగా మండలంలో ముద్ర వేసుకున్నారని. అలాగే తమ వంతు ప్రజలకు నిస్వార్థంగా సేవ అందించే వారిని ఇలాంటి వ్యక్తి మృతిచెందడం బాధ కరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మనోహర్ రెడ్డి, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

నేడు మదనపల్లెలో "కుల దహనం" సభ

కుల నిర్మూలనా వాదులు తరలిరావాలని బాస్ పిలుపు

విశాలాంధ్ర-మదనపల్లె: భారతీయ అంబేడ్కర్ సేన (బాస్) 13వ వార్షికోత్సవాల్లో భాగంగా ఆదివారం మదనపల్లెలో "కుల దహనం" పేరుతో కుల నిర్మూలనా చైతన్య సభను నిర్వహిస్తున్నామని, ఈసభకు బాస్ కార్యకర్తలు, నాయకులతోపాటు కుల నిర్మూలనా వాదులు స్వచ్ఛందంగా తరలివచ్చి జయప్రదం చేయాలని ఆ సంస్థ వ్యవస్థాపకుడు పీటీయం శివప్రసాద్ విజ్ఞప్తి చేశారు. భారతదేశాన్ని పట్టి పీడిస్తున్న అతిపెద్ద జబ్బు కుల వ్యవస్థ అని, అందుకే భారతదేశంలో అనేకమంది సంఘసంస్కర్తలు కుల నిర్మూలన కోసం ఉద్యమించారని, కుల దహనం పేరుతో బాస్ చెప్పట్టిన కుల నిర్మూలనా చైతన్య కార్యక్రమం దీనికి కొనసాగింపేనని ఆయన చెప్పారు. మదనపల్లె టౌన్, బెంగళూరు రోడ్డులోని కాలనీగేట్ అంబేడ్కర్ విగ్రహం వెనుక "డాక్టర్ అంబేడ్కర్ ప్రాంగణం" నందు మధ్యాహ్నం 12-30గంటల నుండి "కుల దహనం"సభ" జరుగుతుందని తెలిపారు. ఈచారిత్రక సభకు తమిళనాడు రాష్ట్రం నుండి వీసీకే పార్టీ సౌత్ ఇండియా కో - ఆర్డినేటర్ బాలసింగం, కర్ణాటక రాష్ట్రం నుండి గవర్నమెంట్ ఆఫ్ కర్ణాటక జానపద అకాడమీ చైర్మన్ గొల్లహళ్లి శివప్రసాద్, దళిత సంఘర్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. వెంకటేష్, తెలంగాణ రాష్ట్రం నుండి వీసీకే పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జిలుకర శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడ నుండి సామాజిక విశ్లేషకులు దుర్గం సుబ్బారావు గారు, కర్నూలు నుండి బహుజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కొమ్ముపాలెం శ్రీనివాస్, అమరావతి నుండి స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మేడికొండ సునీల్, యువ పారిశ్రామిక వేత్త మెండెం శ్రీనివాస్, వి. కోట నుండి బాస్ స్టేట్ కన్వీనర్ ఉలగనాథన్ గణపతి తదితరులు అతిథులుగా విచ్చేయు చున్నట్లు ఆయన తెలిపారు. సభలో కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ కు చెందిన కళాకారులు సంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శిస్తారని శివప్రసాద్ తెలిపారు.

జోరుగా తేదేపా సభ్యత్వం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు పట్టణంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం జోరుగా సాగుతోంది. పట్టణంలో వరలక్ష్మి అపార్ట్‌మెంట్, మార్తల గురివిరెడ్డి టీం ఆధ్వర్యంలో 2500మందితో సభ్యత్వం చేయించారు. ఈ సందర్భంగా మార్తల గురివిరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి సంద్యాల కొండారెడ్డి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ బలోపేతంలో భాగంగానే సభ్యత్వం జోరుగా సాగిస్తున్నామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వంతో పలు ప్రయోజనాలు ఉన్నాయని వివరించారు.

కోటపల్లిలో ఘనంగా

శ్రీ వెంకటేశ్వర స్వామి గరుడ సేవ

విశాలాంధ్ర- పీలేరు :-పీలేరు పట్టణ శివారు కోటపల్లిలో గత రెండు రోజులుగా ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి ఉత్సవాలు జరిగినట్లు ఆలయ చైర్మన్ శ్రీనాథ్ రెడ్డి, ఆలయ మెంబర్ హార్డ్ వేర్ షాపు నిర్వాహకులు రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిన్న శుక్రవారం వైకుంఠ ఏకాదశి కావడంతో శుక్రవారం, శనివారం కోటపల్లిలో పండగ వాతావరణం నెలకొంది. శనివారం శ్రీ వెంకటేశ్వర స్వామి పల్లకిలో బాజా భజంత్రీలు, మేళ తాళాలతో కన్నుల పండుగగా గ్రామంలో గరుడ వాహనంపై విహరిస్తారని వారు తెలిపారు. భక్తాదులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించుకొని, మొక్కుబడులు తీర్చుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకుని కార్యక్రమాన్ని తిలకించి పెద్ద ఎత్తు న పూజలు నిర్వహించారు.

చల్లా రాజగోపాల్ ఆధ్వర్యంలో అన్నదానం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు, కృష్ణాలయం కమిటీ అధ్యక్షులు చల్లా రాజగోపాల్ ఆధ్వర్యంలో స్థానిక అన్వర్ థియేటర్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా, కుటుంబ సభ్యుల సహకారంతో ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమంలో స్వీటు కేసరి, ఫ్రైరైస్, ఉర్లగడ్డ కుర్మ, పెరుగన్నం, పల్లీల చట్నీ, అరటిపళ్లు దాదాపు 1000మంది ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. సీతంపల్లె, చల్లా రవి, రామచంద్రారాజు తదితరులు పాల్గొన్నారు.

మెప్మా ఆర్పిల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జీ.వేణుగోపాల్ డిమాండ్

విశాలాంధ్ర-కడప రూరల్ : 16 ఏళ్లుగా విధులు నిర్వర్తిస్తున్న ఆర్పిలను ఉద్యోగ భద్రత కల్పించి రాష్ట్ర ప్రభుత్వం పెర్ఫార్మెన్స్ ఆధారంగా జీతాలు ఇచ్చే విధానానికి స్వస్తి చెప్పి రూ.26 వేలు కనీన వేతనం నేరుగా బ్యాంకు అకౌంట్‌ల్లో జమ చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జీ.వేణుగోపాల్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కేసి.బాదుల్లా లు విజ్ఞప్తి చేశారు. శనివారం ఎస్టీయు కార్యాలయంలో మెప్మా ఆర్పీల సమావేశం కళావతి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జీ.వేణుగోపాల్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కేసి. బాదుల్లాలు మాట్లాడుతూ పట్టణ ప్రగతి, బీఎల్ఓ డ్యూటీలు, మహిళలకు బ్యాంకు రుణాలు ఇప్పించడం, స్త్రీ నిధి ఇలా అనేక రకాల పనులు ప్రభుత్వం మెప్మా ఆర్పీలతో చేయిస్తుందన్నారు. ఆర్పీలకు 2019లో రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన 3సం కాలపరిమితి సర్క్యులర్‌ను రద్దు చేయాలని, ఏ కారణంతోనైనా మృతి చెందిన ఆర్పీలకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్‌చేశారు. జీతం మాత్రం నెలకు రూ.10వేలు రూ ప్రభుత్వాలు ఇస్తామని 6 వేలు, 8వేలు మాత్రమే చెల్లిస్తుందన్నారు. కేవలం రూ.6 వేలతో కుటుంబాన్ని ఎలా పోషించాలని ప్రశ్నించారు. ఆర్పీలందరికీ రాష్ట్రవ్యాప్తంగా ఒకే రకమైన డ్రస్ కోడ్ అమలు చేయాలని, వేతనాలు ప్రభుత్వం వ్యక్తిగత ఖాతాలలో జమ చేయాలని, ఆర్పిలందరికీ గుర్తింపు కార్డులు, హెల్త్ కార్డులు ఇవ్వాలన్నారు.ఆర్పీల పెండింగ్లో ఉన్న నాలుగు నెలల వేతనాలు తక్షణ విడుదల చేయాలని చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని చేపడతామని ప్రభు త్వాన్ని హెచ్చరించారు. ప్రభుత్వాలు మారినా వీరి తలరాతలు మారలేదన్నారు. గొడ్డు చాకిరీ చేస్తున్న వీరికి కనీస వేత నం అమలు చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశా రు. ఆర్‌పిలకు ఇచ్చేది తక్కువ వేతనమైనా ప్రభుత్వం నిబంధనలు పెట్టడంతో చాలా మందికి రూ.ఐదు వేలకు మించి వేతనం రావడం లేదన్నారు. రాష్ట్ర ప్రభు త్వం నిర్వహించే సభలకు, కార్యక్రమాలకు మహిళలను తరలించేందుకు కూడా ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. అలాగే ఆర్‌పిలకు లాగిన్ ఇవ్వకుండా వేధిస్తున్నారన్నారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ నగర అధ్యక్షలు పీ.సుబ్బా రాయుడు ఆర్పిలు బీబి,శ్రీదేవి, విజయలక్ష్మి, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

మెప్మా ఆర్పిల అసోషియేషన్ (ఏఐటీయూసీ అనుబంధం) సమితి ఎన్నిక

గౌరవ అధ్యక్షులుగా కేసీ.బాదుల్లా, అధ్యక్షురాలుగా డి.సుజాత, ప్రధాన కార్యదర్శిగా యన్. విజయలక్ష్మి, ఉపాధ్యక్షురాలుగా బి.చంద్రకళ, కే.క్రాంతి, సహాయ కార్యదర్శులుగా పి. శ్వేత, జి.రామలక్ష్మి, కోశాధికారిగా కే.సరస్వతి లను ఎన్నుకున్నారు.

రామసుబ్బారెడ్డికి తులసి రెడ్డి శ్రద్ధాంజలి

విశాలాంధ్ర-వేంపల్లి: పులివెందుల నియోజకవర్గం, చక్రాయపేట మండలం,అద్దాల మర్రి గ్రామ పంచాయితీ మాజీ సర్పంచ్ గాజులపల్లి రామసుబ్బా రెడ్డి అనారోగ్యంతో స్వర్గస్థులయ్యారు. ఈ విషయం తెలిసిన రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఉత్తన్న,వినయ్ అద్దాలమర్రికి వెళ్లి రామ సుబ్బా రెడ్డి భౌతిక కాయానికి శ్రద్ధాంజలి ఘటించారు.స్వర్గీయ రామసుబ్బా రెడ్డి సౌమ్యుడు,మితభాషి,విలువలతో జీవించిన నాయకుడని తులసిరెడ్డి కొనియాడారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాప సానుభూతిని ప్రకటించారు.

రూట క్యాలెండర్ ఆవిష్కరించిన జాయింట్ కలెక్టర్ అదితి సింగ్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ (రూట) నూతన సంవత్సర క్యాలెండర్ ను జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ గారు రూట నాయకులతో కలిసి శనివారం జిల్లా కలెక్టరేట్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రూట చైర్మన్ హాజీ అబ్దుల్ హకీమ్ మాట్లాడుతూ జిల్లా కలెక్టరేట్ నేమ్ బోర్డు రాష్ట్ర రెండో అధికార భాష ఉర్దూలో కూడా రాయించాలని జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ ను కోరారు. రాష్ట్ర కన్వీనర్ బెపారి ఫక్రుద్దీన్ మాట్లాడుతూ రూట సంఘం గత 35 సంవత్సరాలుగా రాష్ట్రంలోని ఉర్దూ విద్యాసంస్థల అభివృద్ధికి సేవలందిస్తున్నదని జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ కు తెలియజేశారు. అనంతరం జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జాకీర్ హుస్సేన్, జుబేర్ అహ్మద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు అఫ్జల్ బాష, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ముహమ్మద్ అయ్యూబ్ పాల్గొన్నారు.

25న ఏఐవైఎఫ్ జిల్లా 15వ మహాసభలను జయప్రదం చేయండి

ఖాళీ ఉద్యోగాలను భర్తీ చేయాలి.. కడప ఉక్కు పరిశ్రమ నిర్మించాలి

విశాలాంధ్ర-కడప రూరల్: అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ జిల్లా 15వ మహాసభలు ఈనెల 25 26 తేదీన బద్వేల్ పట్టణంలో నిర్వహిస్తున్నామని ఇలా మహాసభలు జయప్రదం చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి దస్తగిరి, వి గంగా సురేష్ లు కోరారు. శనివారం రారా గ్రంథాలయంలో మహాసభలకు సంబంధించిన కరపత్రాలు విడుదల చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాసభల సందర్భంగా ఈనెల 25న బద్వేల్ పట్టణంలో బహిరంగ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో దేశంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలు వెంటనే భర్తీ చేయాలని, జాతీయస్థాయి ఉద్యోగ పరీక్షలు తెలుగులో నిర్వహించాలని వీటితోపాటు కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణం చేపట్టి ఈ ప్రాంత యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ఎన్నికల ముందు ప్రతియేట రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారని అయితే ఇప్పటివరకు 11 ఏళ్లు దాటిన వాటిలో కనీసం 10% కూడా ఉద్యోగాలు భర్తీ చేయలేదన్నారు. బిజెపి ప్రభుత్వ రంగ సంస్థలు ఆస్తులు అన్నీ కూడా ప్రైవేట్ వ్యక్తులకు సంస్థలకు ధారాదత్తం చేస్తుందని వారు తీవ్రంగా విమర్శించారు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కోటిని ప్రభుత్వం 8 నెలలు కావస్తున్న ఎక్కడ కూడా ఇచ్చిన హామీ నెరవేర్చిన పరిస్థితి లేదన్నారు వాలంటీర్ వ్యవస్థాను కొనసాగిస్తామని వారికి నెలకు పదివేలు ఇస్తామని చెప్పి అధికారం వచ్చిన తర్వాత వారిని పట్టించుకున్న పరిస్థితి లేదన్నారు. జనవరిలో జాబ్ క్యాలెండర్ కేవలం 2000 ఉద్యోగాలతో ప్రయత్నం చేస్తుందని రాష్ట్రంలో మూడు లక్షలు దాక ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయన్నారు. యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలతో పాటు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. యువత నిరుద్యోగ హక్కుల కోసం అఖిల భారత యువజన సమాఖ్య పోరాటం కృషి చేస్తుందని తెలిపారు .జిల్లా 15వ మహాసభలు బద్వేలు పట్టణంలో నిర్వహిస్తున్నామని 25న జరిగే బహిరంగ సభకు యువత నిరుద్యోగులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు నాగార్జున, శివ, చంద్ర, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవు :ఎస్ఐ రామకృష్ణ

విశాలాంధ్ర-గాలివీడు: పండుగను అవకాశంగా తీసుకుని అసాంఘిక కార్యక్రమా లకు పాల్పడితే చర్యలు తప్పవని ఎస్సై రామకృష్ణ తెలిపారు. శనివారం స్థానిక పోలీస్టేషన్లో ఆయన మాట్లాడుతూ పండుగ పేరుతో కోడిపందేలు, పేకాట, అసభ్య కర డ్యాన్సులు వంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కేసుల్లో ఇరుక్కుని కటకటాల పాలవుతారని హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఇప్పటికే మఫ్టీలో, యూనిఫామ్ లో స్పెషల్ పార్టీ పోలీసులు రూట్ మొబైల్స్ ఏర్పాటు చేసుకుని డేగకన్నుతో గస్తీ కాస్తున్నట్లు స్పష్టం చేశారు. పర్వదినం సందర్భంగా జూదం, కోడిపందేలకు అనుమతులు ఉన్నాయంటూ ఎవరైనా అసత్య ప్రచారాలు చేస్తే నమ్మి పండుగ రోజు ఇబ్బందులకు గురికావద్దని సూచించారు. మండలంలో ఎక్కడైనా పేకాట, కోడిపందేలు నిర్వస్తున్నట్లు తెలిస్తే పోలీసుల దృష్టికి తీసుకురావాలన్నారు.

వడ్డెర ఓబన్న ఖ్యాతిని వెలుగులోకి తెచ్చిన సీఎం చంద్రబాబు

ఎమ్మెల్యే, కడప కుడ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మెన్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : స్వాతంత్ర్య సమర యోధుడు బ్రిటీష్ సామ్రాజ్య వాదుల సింహ స్వప్నం వడ్డె ఓబన్న ఖ్యాతిని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు వెలుగులోకి తెచ్చారని ఎమ్మెల్యే అరవ శ్రీధర్,కడప కుడా డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మెన్, టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి పేర్కొన్నారు. వడ్డె ఓబన్న 218 వ జయంతి సందర్భంగా శనివారం ఉదయం చిట్వేల్ రోడ్డులోని గవర్నమెంట్ ఆసుపత్రి ఎదురుగా ఉన్న వడ్డె ఓబన్న విగ్రహానికి వడ్డెర సంఘం అద్వర్యంలో గజమాల వేసి నివాళులు అర్పించారు. వడ్డెర సంఘం అద్వర్యంలో ఎమ్మెల్యే, ఛైర్మన్ కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, ఓబన్న ల స్నేహం చిన్ననాటి నుంచి మొదలై మరణించే వరకు స్నేహం కొనసాగిందన్నారు. ఓబన్న ఉన్నంత వరకు నరసింహారెడ్డికి తిరగులేదన్నారు. ఓబన్న వీరమరణం పొందిన తరువాత నంసింహారెడ్డికి కుడిభుజం లేక బలం తగ్గి పోవడంతో నరసింహారెడ్డిని గుమ్మానికి ఉరితీసి చంపారన్నారు. యామల సిద్దేశ్వర, తిరుపతి శేఖర్ మాట్లాడుతూ వడ్డెర జాతికే కాదు ప్రపంచానికే రేనాటి వీరుడు వడ్డె ఓబన్న చరిత్రను తెలియ జేసే విధంగా ముమ్మరంగా ప్రచారం చేద్దామన్నారు. ఆయన ఆశయ సాధనకు అందరం సమన్వయంతో కృషి చేద్దాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, పోతురాజు నవీన్, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ముక్కా సాయివికాస్ రెడ్డి, బత్తిన వేణుగోపాల్ రెడ్డి, నార్జాల హేమరాజ్, పోతురాజు సుమన్, పగడాల వెంకటేష్, చంద్రశేఖర్, యామల సిద్దేశ్వర, సంగరాజు రవికుమార్ రాజు, కట్టా గుండయ్య నాయుడు,తిరుపతి శేఖర్, సుబ్బరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంపద సృష్టిపైనే చంద్రబాబు దృష్టి: బిటెక్ రవి

విశాలాంధ్ర-వేంపల్లి: సంపద సృష్టించడమే ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టి అని పులివెందుల అసెంబ్లీ టిడిపి ఇన్‌చార్జి బిటెక్ రవి అన్నారు. పులివెందుల నియోజకవర్గంలోని చక్రయపేట మండలంలోని కొండవాండ్ల పల్లె, సిద్దారెడ్డిగారి పల్లె గ్రామాల్లో గోకులాలను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంపద సృష్టి విధానంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టి, ముందుచూపుతో పనిచేస్తున్నారని, నిత్యం ప్రజలకోసం ఆలోచించే ఇటువంటి నేత రాష్ట్రానికి నాయకుడు కావడం నిజంగా ఏపీకి వరమన్నారు. కూటమి ప్రభుత్వం రైతులకోసం తాజాగా ప్రారంభించిన గోకులం షెడ్లు, కోళ్ల పెంపకం కోసం కోళ్ళ ఫారాలు నిర్మించడం జరిగిందని, స్థానిక రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు వ్యవసాయంలో వినూత్న విధానాలు అవలంభించాలి, నానాటికీ పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం సాయంతో సాగు చేపట్టాలని, తద్వారా అన్నదాతల ఆదాయం పెరుగుతుందన్నారు. కేవలం భూమినే నమ్ముకోకుండా, గేదెలు.. మేకలు.. కోళ్ల పెంపకం లాంటివి చేపట్టాలని, వాటికోసం కేంద్ర ప్రభుత్వం సబ్సిడీపై రుణాలు ఇస్తుంది. ఇటువంటి వాటిని ఆచరణలో పెట్టడం ద్వారా రైతులు అదనపు ఆదాయార్జన దిశగా ఆలోచించాలి. గత ప్రభుత్వం ధాన్యం సేకరణలో కూడా అవినీతికి పాల్పడిందని, కూటమి ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు లేకుండా ధాన్యం కొనుగోళ్లు జరిపి, రైతులకు సకాలంలో డబ్బు చెల్లిస్తుంది. ప్రతి కుటుంబం ఆదాయం పెంచడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారు. మున్ముందు కూడా ప్రజలందరికీ అంతా మేలు జరుగుతుందని వెల్లడించారు.